ప్రజాశక్తి

బుధవారం 21 ఆగస్టు 2024

8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

ప్రజల పత్రిక ప్రజాశక్తి

- ప్రజాశక్తి పూర్వ సంపాదకులు తెలకపల్లి రవి
- ఘనంగా 44వ వార్షికోత్సవం
- ఎంహెచ్, బొమ్మారెడ్డి అవార్డుల ప్రదానం

మోటూరు హనుమంతరావు, బొమ్మారెడ్డి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు, తెలకపల్లి రవి, తులసీదాస్, అచ్యుతరావు తదితరులు, ప్రజాశక్తి ప్రచురించిన ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న అతిథులు

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం మోటూరు హనుమంతరావు 23వ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు, బొమ్మారెడ్డి స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డుల ప్రదానోత్సం విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ప్రజాశక్తి సంపాదకులు బి. తులసీదాస్ అధ్యక్షతన ఉత్సాహ పూరిత వాతావారణంలో జరిగిన ఈ సభలో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, ప్రముఖ రాజకీయ విశ్లేషకులు తెలకపల్లి రవి మాట్లాడారు. ఇంకా ఈ సభలో ప్రజావైద్యశాల వైద్యులు, ఎంహెచ్ అల్లుడు డాక్టర్ ఎస్.సుధాకర్, విఆర్ బొమ్మారెడ్డి కోడలు, ప్రముఖ వైద్యులు డాక్టర్ అరుణ, ప్రముఖ కవి, జర్నలిస్టు నల్లి ధర్మారావు పాల్గొన్నారు.

... ప్రధాన వార్త మెయిన్ పేజీలో

చేనేత వస్త్రాలతో ర్యాంప్ వాక్ చేస్తున్న మహిళలు

చేనేతకు పూర్వ వైభవం తెస్తాం

- చేనేత జౌళి శాఖ మంత్రి సవిత
- విజయవాడలో ముగిసిన చేనేత వస్త్ర ప్రదర్శన

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

రాష్ట్రంలో చేనేతకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని, అందులో భాగంగా ప్రభుత్వం చేనేత రంగం పట్ల ప్రత్యేక దృష్టి సారించిందని రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రి సవిత అన్నారు. విజయవాడ మేరీస్ స్టెల్లా ఇండోర్ స్టేడియంలో ఈ నెల 17 నుంచి నిర్వహిస్తున్న జాతీయ చేనేత ప్రదర్శన ముగింపు కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా విభిన్న రాష్ట్రాలకు చెందిన నూతన చేనేత వస్త్ర శ్రేణితో మహిళలు చేసిన ర్యాంప్ వాక్ ఆకట్టుకుంది. పద్మశ్రీ అవార్డు గ్రహీత డా. జి.పద్మజా రెడ్డి కూచిపూడి నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ముగింపు సభలో మంత్రి సవిత మాట్లాడుతూ దాదాపు రూ.2 కోట్ల విలువైన చేనేత వస్త్రాలను ఈ ప్రదర్శన ద్వారా కొనుగోలు చేశారన్నారు. చేనేత వస్త్రాలు అందంతో పాటు హుందాతనాన్ని ఇస్తాయని, ఆరోగ్యపరంగా, పర్యావరణ పరంగా ఎంతో అనుకూలమైనవని చెప్పారు. గత కొన్నేళ్లలో నేతన్నలకు సరైన ఆదాయం లేక, వారి ఉత్పత్తులు కొనేవారు లేక వలసపోయే పరిస్థితి వచ్చిందని, ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు కూడా ఉన్నాయని తెలిపారు. నేతన్నలను ప్రోత్సహించే క్రమంలో ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలు ధరించాలని పిలుపునిచ్చారు. చేనేత, జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి సునీత మాట్లాడుతూ రాష్ట్ర చేనేత వస్త్ర శ్రేణికి ప్రపంచ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలు లభించే విధంగా కాలానుగుణ ఫ్యాషన్లకు అనుగుణంగా నూతన వెరైటీలను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. విశిష్టమైన చేనేత కళపై ప్రజల్లో చైతన్యం తెచ్చే క్రమంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చేనేత జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి అన్నారు. ఆప్కో ఎండీ ఆర్.పవనమూర్తి (మిగతా 2లో)

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న సిపి రాజశేఖరబాబు

విధి నిర్వహణలో ఒత్తిడికి తలొగ్గొద్దు

- పోలీస్ కమిషనర్ రాజశేఖరబాబు

ప్రజాశక్తి-విజయవాడ

విధి నిర్వహణలో ఎటువంటి ఒత్తిడులకూ తలొగ్గకుండా నిక్కచ్చిగా వ్యవహరిస్తూ నిష్పక్షపాతంగా వ్యవహరించాలని ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్‌వి రాజశేఖర్‌బాబు పోలీసు అధికారులను ఆదేశించారు. ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ కార్యాలయంలో కమిషనరేట్ పరిధిలోని డిప్యూటి పోలీస్ కమిషనర్లు, అన్ని డివిజన్ల అసిస్టెంట్ పోలీస్ కమిషనర్లు, ఇనస్పెక్టర్లు, ఎస్‌హెచ్‌ఓలతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం వచ్చే అక్టోబర్‌లో జరిగే దసరా మహోత్సవాల్లో యాత్రికులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ విజయవాడలో క్రమం తప్పకుండా ప్రతిరోజు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఫుట్ పెట్రోల్లింగ్/ విసిబుల్ పోలీసింగ్, ఈ పహారా నిర్వహించి బ్లేడ్, గంజాయి బ్యాచ్, అనుమానిత వ్యక్తులపై నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా నిర్మానుష్య ప్రదేశాల్లో లా అండ్ ఆర్డర్, టాస్క్ ఫోర్సు, స్పెషల్ బ్రాంచ్, ఆర్మడ్ రిజర్వ్ సిబ్బంది కో ఆర్డినేషన్‌తో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. మహిళా సంబంధిత కేసుల్లో ఎటువంటి అలసత్వం లేకుండా దర్యాప్తు చేయాలని అధికారులను ఆదేశించారు. నాటు సారా తయారీ, అక్రమ మద్యం, గంజాయి మొదలైన అక్రమ రవాణాలపై పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని ఎస్‌ఈబి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దిశా వాహనాల సిబ్బంది నిర్మానుష్య ప్రదేశాలలో గస్తీ ఎక్కువగా (మిగతా 2లో)

ఇళ్ల నిర్మాణాల పూర్తికి వంద రోజుల ప్రణాళిక

- మార్గదర్శకాలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు
- ఎన్‌టిఆర్ జిల్లా గృహ నిర్మాణ సమీక్షలో మంత్రి పార్థసారథి

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కొలుసు పార్థసారథి

ప్రజాశక్తి-విజయవాడ

వంద రోజుల ప్రణాళికలో భాగంగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని, నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించకుంటే చర్యలు తప్పవని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. మంగళవారం ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో గృహ నిర్మాణంపై జిల్లాస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో మంజూరైన ఇళ్లు, పూర్తయిన ఇళ్లు, వివిధ దశల్లో ఉన్న ఇళ్లు తదితరాలను కలెక్టర్ సృజన పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఎన్‌టిఆర్ జిల్లాలో పీఎంఏవై అర్బన్ (బీఎల్‌సీ) కింద 1,08,836 ఇళ్లు మంజూరు కాగా ఇప్పటికే 18,820 ఇళ్ల నిర్మాణం పూర్తయిందని తెలిపారు. అదే విధంగా 40,536 ఇళ్ల నిర్మాణం వివిధ దశల్లో ఉందన్నారు. పీఎంఏవై-గ్రామీణ్ కింద 6,567 ఇళ్లు మంజూరు కాగా 2,127 ఇళ్లు పూర్తయ్యాయని వివరించారు. నరేగా కాంపొనెంట్, మెటీరియల్ స్టాక్, లేఅవుట్లలో మౌలిక వసతులు, ఆప్షన్-3 ఇళ్ల నిర్మాణాలు, నియోజకవర్గాల వారీగా ఇళ్ల నిర్మాణాల్లో ప్రగతి తదితరాలను కలెక్టర్ వివరించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణాల ప్రగతిపై మండలాల వారీగా సమీక్ష నిర్వహించారు. నిర్దేశించిన లక్ష్యాలు, వాటిని చేరుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి పార్థసారథి దిశానిర్దేశం చేశారు. వివిధ లేఅవుట్లలో విద్యుత్, నీరు, అంతర్గత రహదారులు తదితర వసతులు ఉన్నందున త్వరగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు అధికారులు చొరవ చూపాలన్నారు. ఎన్‌టీఆర్ జిల్లాలో పీఎంఏవై అర్బన్ (బీఎల్‌సీ), గ్రామీణ్ పరిధిలో దాదాపు తొమ్మిది వేల ఇళ్ల నిర్మాణాలు లింటెల్ లెవెల్, రూఫ్ లెవెల్, రూఫ్ క్యాస్ట్ లెవెల్‌లో ఉన్నాయని, వంద రోజుల ప్రణాళికలో భాగంగా వీటిని యుద్ధప్రాతిపదికన పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, మైలవరం, తిరువూరు ఎమ్మెల్యేలు వసంత కృష్ణప్రసాద్, కొలికపూడి శ్రీనివాసరావు తమ నియోజకవర్గాల్లో ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన అంశాలను సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమావేశంలో ఏపీఎస్‌హెచ్‌సీఎల్ ఎండీ పి.రాజాబాబు, జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనాబీ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్‌ఎం ధ్యానచంద్ర, అసిస్టెంట్ కలెక్టర్ శుభం నోఖ్వాల్, హౌసింగ్ చీఫ్ ఇంజనీర్ జీవీ ప్రసాద్, ఎన్‌టీఆర్ జిల్లా హౌసింగ్ పీడీ రజనీకుమారి, ఆర్‌డీవోలు బీహెచ్ భవానీ శంకర్, ఎ.రవీంద్రరావు, కె.మాధవి తదితరులు పాల్గొన్నారు.

గెస్ట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: విజయవాడలోని ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అతిథి అధ్యాపక (గెస్ట్ లెక్చరర్) పోస్టును తాత్కాలిక ప్రాతిపదికన భర్తీ చేసేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ టి.ఆర్యాపతి ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి ఒకేషనల్ విభాగంలో విద్యార్థులకు మెకానికల్ అండ్ ఆటోమొబైల్ టెక్నిషన్ కోర్సులలో బోధన చేసేందుకు దరఖాస్తులను కోరుతున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసే వారు మెకానికల్ లేదా ఆటోమొబైల్ ఇంజనీరింగ్‌లో కనీసం 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలని, అభ్యర్థులు వారి విద్యార్హత సర్టిఫికెట్ల నకలను గెజిటెడ్ అధికారితో ధ్రువీకరించుకుని ఆధార్, పాన్, బ్యాంక్ అంకౌంట్ నకలతో పాటు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలను జత చేసి ఈ నెల 22వ తేదీన విజయవాడ పాయకాపురం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ప్రాంగణంలోని ఇంటర్‌మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో నేరుగా ఇంటర్వ్యూకు హాజరుకావాలన్నారు. పూర్వ అనుభవం కలిగిన వారికి ప్రాధ్యానత ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు.

మొదటిపేజీ తరువాయి

చేనేతకు పూర్వ వైభవం తెస్తాం

మాట్లాడుతూ ఆప్కో నేతృత్వంలో పెద్ద ఎత్తున ప్రదర్శనలను ఏర్పాటు చేయటం ద్వారా విక్రయాలను ప్రోత్సహిస్తున్నామని, రాయితీ ధరలకే అమ్మకాలు చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ అదనపు సంచాలకులు శ్రీకాంత్ ప్రభాకర్, సంయుక్త సంచాలకులు కన్నబాబు ఇతర అధికారులు పాల్గొన్నారు.

దోమల నివారణపై విద్యార్థుల ర్యాలీ

ప్రజాశక్తి-విజయవాడ: ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా దోమల వల్ల మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా జ్వరాలు కలగకుండా ఉండేందుకు ప్రజలకు అవగాహన కల్పించే విధంగా మంగళవారం నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగం ఆధ్వర్యంలో కస్తలంక ఉర్దూ స్కూల్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఇంటిలో పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత మీద ప్రజలకు అవగాహన కల్పించి ప్రజల్లో చైతన్యం నెలకొల్పారు. దోమల వల్ల కలిగే డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా జ్వరాల బారిన పడకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన చర్యలు, పాటించవలసిన పరిశుభ్రత తదితర అంశాల పైన అవగాహన కల్పించారు. విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ నగర పరిధిలో యాంటీ లార్వే ఆపరేషన్స్ ద్వారా దోమల నివారణను చేస్తున్నారని, ఒకవైపు డ్రైనలో డిసిల్టింగ్ ప్రక్రియను పూర్తి చేస్తూనే, యాంటీ లార్వే ఆపరేషన్స్, కాలువల్లో పూడికలు తీయుట, మురుగు ప్రవాహిక ప్రాంతాల్లో డ్రోన్ ద్వారా యం. ఎల్ ఆయిల్ స్ప్రే లాంటివి చేయడం ద్వారా దోమలను నియంత్రిస్తూ, ప్రతి శుక్రవారం ఫ్రైడే ఫ్రైడే నిర్వహిస్తూ ప్రజలలో అవగాహన కల్పిస్తూ వారి పరిసరాల్లో ఉన్న నీటి నిల్వలను శుభ్రం చేసుకుంటూ ఆరోగ్యమైన జీవనాన్ని పెంచే విధంగా చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్-3 జోనల్ కమిషనర్ ఎస్ శివరామకృష్ణ, కార్పొరేషన్ సిబ్బంది, ఉర్దూ స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కమిషనర్ ధ్యానచంద్ర పర్యటన

విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మంగళవారం తన పర్యటనలో భాగంగా జక్కంపూడిలోని గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్, అజిత్‌నగర్‌లోని గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్‌ను పరిశీలించారు. జక్కంపూడిలో వ్యర్థాలను లెవెల్ చేసి చదరం చేయాలని ఆదేశించారు. వ్యర్థాల నిర్వహణను పర్యవేక్షించేందుకు సీసీ కెమెరాలు అమర్చాలని, అనధికారంగా వ్యర్థాలను వేయకుండా ఉండేందుకు తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అజిత్‌సింగ్‌నగర్ గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్లో వ్యర్థాలు వేరుచేసేలా శానిటరీ ఇన్స్పెక్టర్లు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్) కె.వి సత్యవతి, చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ పి.రత్నావళి, ఎస్ఇ (ప్రాజెక్ట్స్) రామ్మోహన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మయోజన పథకాన్ని వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-విజయవాడ: ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్టేట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ జీఎం, కన్వీనర్ జీవిఎస్. భాస్కరరావు అన్నారు. రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమితి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు హాజరైన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమితి కన్వీనర్ జీవిఎస్. భాస్కరరావు మాట్లాడుతూ సంప్రదాయ వత్తులు, చేతి వత్తుల్లో పని చేసే వెనుకబడిన వర్గాల కోసం పీఎం విశ్వకర్మ పథకానికి రూ. 13 వేల కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందన్నారు. ఈ పథకం 2028 వరకు అందుబాటులో ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం విశ్వకర్మ యోజన పథకానికి శ్రీకారం చుట్టిందని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గత ఏడాది సెప్టెంబర్ 17వ తేదీన పథకాన్ని ప్రారంభించారన్నారు. చేతి వత్తులు, సంప్రదాయ సాధనాలపై ఆధారపడిన కళాకారులకు సమగ్ర సహాయాన్ని అందించాలనే లక్ష్యంతో దీనిని ఏర్పాటు చేశారన్నారు. పనిలో నాణ్యతను మెరుగుపరచేందుకు దేశ వ్యాప్తంగా చేతి వృత్తిదారులకు రూ.13 వేల కోట్లను కేంద్ర ప్రభుత్వం అందించే విధంగా ప్రకటించిందన్నారు.

CHANGE OF SURNAME

I, BINDU MADHAVI GULLAPALLI (old surname) W/o. GULLAPALLI RAJA SEKHAR, resident of D.No: 59-1-3, Tripuraneni habitat, Ashok Nagar, Vijayawada 520010, AP. I have changed my surname as BINDU MADHAVI ADUSUMILLI (new surname), W/o. GULLAPALLI RAJA SEKHAR, Here after my surname is known as BINDU MADHAVI ADUSUMILLI (new surname), W/o. GULLAPALLI RAJA SEKHAR

ప్రకటన
మహారాజశ్రీ గౌరవ సివిల్‌జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టు, నందిగామ
ఎస్.ఓ.పి. నెం.1/2024

పిటీషన్ :
1) బుద్ది వెంకట్రావమ్మ
2) గంగా వెంకట సుజాత ..... పిటీషనర్లు
అండ్
నిల్ ..... రెస్పాండెంటు

పిటీషనర్లు అయిన మా క్లయింట్లులో 1వ వారి భర్త, 2వ వారి తండ్రి గారు అయిన బుద్ది వెంకటేశ్వరరావు గారు కంచికచర్ల కెడిసిసి బ్యాంకులో నెం. 062124010086771/4 ద్వారా రూ. 2,50,000 లు ఫిక్సిడ్ డిపాజిట్టును, అకౌంట్‌లో 59,603 ద్వారా రూ.47,000 లున్నూ కలిగి వుండి, తదుపరి సదరు బుద్ది వెంకటేశ్వరరావు గారు చనిపోయినందున వారి వారసులు అయిన పిటీషనర్లు వారికి సదరు మొత్తంలో గల 2/3 వ వంతు వాటా డబ్బులను పిటీషనర్లు పై బ్యాంకు వారి నుండి పొందుటకు గాను పిటీషనర్లు పేరున సక్సెషన్ సర్టిఫికేట్‌ను ఇప్పించవలసినదిగా కోరుచూ పై కోర్టువారి ఎదుట పై పిటీషను దాఖలు చేయగా కోర్టువారు పై పిటీషనును ది. 23-8-2024నకు వాయిదా వేసినారు. కావున పిటీషనర్లు సక్సెషన్ సర్టిఫికేట్‌ను పొందుటకు ఎవరికైనా ఏమైనా అభ్యంతరాలు వున్న యెడల ది. 23-8-2024న ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట లాయరు ద్వారా గానీ, స్వయంగా గానీ, హాజరు అయి మీ ఆక్షేపణలను తెలియజేయ వలసినదిగా యిందు మూలంగా యావన్మందికి తెలియజేయుటమైనది.
(కోర్టువారి ఉత్తర్వులతో)

నందిగామ, ఇట్లు
ది.16-8-2024 ఎ.నిర్మల్‌బాబు,
అడ్వకేట్, విజయవాడ.

విధి నిర్వహణలో ఒత్తిడికి తలొగ్గొద్దు

తిరిగే విధంగా చూడాలన్నారు. పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరిస్తూ వాటి సంఖ్య తగ్గించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మహిళలు, చిన్న పిల్లలకు సంబంధించి నమోదైన కేసుల్లో తప్పనిసరిగా నిందితులకు కఠిన శిక్షలు పడేలా కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్ విధానం ద్వారా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే సహించేదిలేదని చెప్పారు. ఈ సమావేశంలో డిసిపిలు గౌతమి షాలి, కె.ఎం.మహేశ్వర రాజు, టి.హరికృష్ణ, కె.చక్రవర్తి, అడిషినల్ డిసిపిలు టి.కనకరాజు, కృష్ణమూర్తి నాయుడు, డి.ప్రసాదరావు పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పోయినది.

ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం కంచికచర్ల గ్రామానికి చెందిన బూర్గుల రవి కిరణ్(తండ్రి) వెంకటేశ్వరరావు కు చెందిన పాస్ పోర్ట్ పోయినది. భారత ప్రభుత్వం 2008 లో **G 8911377** నెంబర్ తో పాస్ పోర్ట్ జారీ చేసింది. ది.16-08-2024 వ తేదీన కంచికచర్లలో బస్టాండ్ ఎదురు సందులోగల ఇంటి నుండి పాస్‌పోర్ట్ జిరాక్స్ కోసం బైక్ పై బయలుకు వస్తుండగా బైక్ ట్యాంక్ కవర్ లో ఉంచిన పాస్ పోర్టు మార్గమధ్యంలో జారిపోయినది. పై పేరుతో గల పాస్ పోర్ట్ దొరికిన వారు 8328002729 నంబర్ కు సమాచారం అందించగలరు.

పాస్‌పోర్టు పోయినది.

ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం కంచికచర్ల గ్రామానికి చెందిన బూర్గుల భార్గవ్ చంద్ (తండ్రి) శ్రీనివాసరావు కు చెందిన పాస్ పోర్ట్ పోయినది. భారత ప్రభుత్వం 2012లో **K 7309971** నెంబర్ తో పాస్ పోర్ట్ జారీ చేసింది. ది.15-08-2024వ తేదీన కంచికచర్ల జుజ్జూరు రోడ్డులో బాబాయ్ హోటల్ ఎదురు సందులో గల ఇంటి నుండి భావనా థియేటర్ వైపు వేరే ఇంటికి మారుతున్న సమయంలో సామానులు రవాణా చేస్తుండగా మార్గమధ్యంలో పాస్ పోర్టు ఉంచిన కవరు జారిపోయినది. పై పేరుతో గల పాస్ పోర్ట్ దొరికిన వారు 9676183193 నంబర్ కు సమాచారం అందించగలరు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE MACHILIPATNAM
O.S.No 151/2023

Between:
రేకపల్లి వీర రాఘవమ్మ మరియు
4 ఇతరులు ..... వాదులు
And
బాకీ వీర రాఘవయ్య మరియు 11 ఇతరులు
..... ప్రతివాదులు

ప్రతివాదులు 3 to 10
3. వెంపా విజయ లక్ష్మి D/o సుబ్బారావు, గొర్రె లక్ష్మి గారి ఇంటి దగ్గర, D.No 11-68, పోస్ట్ ఆఫీస్ దగ్గర, కొండపల్లి, కృష్ణా జిల్లా.
4. వెంపా రంగబాబు S/o సుబ్బారావు, గొర్రె లక్ష్మి గారి ఇంటి దగ్గర, D.No 11-68, పోస్ట్ ఆఫీస్ దగ్గర, కొండపల్లి, కృష్ణా జిల్లా.
5 వెంపా వెంకట రమణ S/o సుబ్బారావు, గొర్రె లక్ష్మి గారి ఇంటి దగ్గర, D.No 11-68, పోస్ట్ ఆఫీస్ దగ్గర, కొండపల్లి, కృష్ణా జిల్లా.
6. వెంపా కనక దుర్గ W/o తెలియదు, గొర్రె లక్ష్మి గారి ఇంటి దగ్గర, D.No 11-68, పోస్ట్ ఆఫీస్ దగ్గర, కొండపల్లి, కృష్ణా జిల్లా.
7.వెంపా అంజలి దేవి W/o తెలియదు, గొర్రె లక్ష్మి గారి ఇంటి దగ్గర, D.No 11-68, పోస్ట్ ఆఫీస్ దగ్గర, కొండపల్లి, కృష్ణా జిల్లా.
8 యద్దపల్లి శ్రీనివాసరావు S/o నరసింహారావు, శివాలయం దగ్గర,1 టౌన్ , విజయవాడ, కృష్ణాజిల్లా..
9 . యద్దపల్లి రాంబాబు S/o నరసింహారావు శివాలయం దగ్గర 1 టౌన్, విజయవాడ, కృష్ణాజిల్లా..
10. యద్దపల్లి కనక దుర్గ W/o తెలియదు కృష్ణాజిల్లా. శివాలయం దగ్గర 1 టౌన్, విజయవాడ,

పై సంబరు దావాలో ప్రతివాదులు 3 నుంచి 10 అయిన మీకు మీ హాజరు నిమిత్తము శ్రీ కోర్టు వారు ఎన్ని సార్లు సమన్లు పంపినను తీసుకోకుండా మీరు ఉద్దేశ్య పూర్వకంగా తప్పించుకుంటున్నారు ఇందు మూలముగా శ్రీ కోర్ట్ వారి ఉత్తర్వులపై తెలియజేయునది ఏమనగా పై సంబరు దావాలో వాయిదా ది. **02-09-2024** న ఉన్నందున సదరు తేదీన పై కోర్టువారి ఎదుట ఉదయం **10-30** గం. లకు మీరు స్వయముగా గాని, మీ వకీలు ద్వారా గాని శ్రీ కోర్టువారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు ఏమైనా ఉన్నయెడల శ్రీ కోర్టువారి ఎదుట తెలియజేసుకోగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును ఇందుమూలముగా తెలియజేయడమయినది.
వాయిదా తేది : 02-09-2024
మచిలీపట్నం ఇట్లు
ది.20-08-2024. కె.సాయి సుదర్శన్,
అడ్వకేట్, మచిలీపట్నం.

NOTICE:
IN THE COURT OF THE FIRST ADDL.CIVIL JUDGE (SENIOR DIVISION) ATVIJAYAWADA.
O.S.No. 39/2024

Between:
State Bank of India, Guntupalli Wagan Workshop Branch, Ibrahimpatnam Mandal, Represented by its Chief Manager, Smt.Nandipati Madhavi, Guntupalli, Ibrhim patnam Mandal, NTR Dist. ...Plaintiff.
And
Dugani Appa Rao, S/o Gunnaiah, R/o Door No. 3-40, Near: Andhra Bank, Ibrahimpatnam Village & Mandal, NTR District. .....Defendant.
To: Dugani Appa Rao, S/o Gunnaiah, R/o Door No. 3-40, Near: Andhra Bank, Ibrahimpatnam Village & Mandal, NTR District.

Please take notice that the above SUIT was filed by the Plaintiff Bank against you being the legal heir of the deceased Dugani Venkata Ramana for the recovery of the amount basing on the Loan Agreement dated: 01.12.2022 and the same is stands posted for your appearance on 05.09.2024 at 10.30 AM and to answer the same. If no appearance is made by yourself, on your behalf, your pleader, in this suit on the date and day mentioned hereunder, it will be heard and decided in your absence.
Hearing date: 05.09.2024.
//By Order of the Court//
Vijayawada,
Dated: 20-08-2024.
CH.MARKONDAIAH, B.A., LL.M.,
ADVOCATE
29-1-30A, 1st Floor, Sri Saradha Towers Seshadri Sastry Street, Governerpet VIJAYAWADA-520 002

NOTICE
IN THE COURT OF THE FIRST ADDL.CIVIL JUDGE (SENIOR DIVISION) AT VIJAYAWADA.
I.A.No. 39/2024 in O.S.No. 39/2024

Between:
State Bank of India, Guntupalli Wagan Workshop Branch, Ibrahimpatnam Mandal, Represented by its Chief Manager, Smt.Nandipati Madhavi, Guntupalli, Ibrhim patnam Mandal, NTR Dist. ....Plaintiff.
And
Dugani Appa Rao, S/o Gunnaiah, R/o Door No. 3-40, Near: Andhra Bank, Ibrahimpatnam Village & Mandal, NTR District. ..... Defendant
To: Dugani Appa Rao, S/o Gunnaiah, R/o Door No. 3-40, Near: Andhra Bank, Ibrahimpatnam Village & Mandal, NTR District.

Please take notice that the above SUIT/PETITION was filed by the Plaintiff Bank against you being the legal heir of the deceased Dugani Venkata Ramana for the recovery of the amount basing on the Loan Agreement dated: 01.12.2022 and the same is stands posted for your appearance on 05.09.2024 at 10.30 AM and to answer the same. If no appearance is made by yourself, on your behalf, your pleader, in this suit on the date and day mentioned hereunder, it will be heard and decided in your absence.
Hearing date: 05.09.2024.
//By Order of the Court//
Vijayawada,
Dated: 20-08-2024.
CH.MARKONDAIAH, B.A., LL.M.,
ADVOCATE
29-1-30A, 1st Floor, Sri Saradha Towers Seshadri Sastry Street, Governerpet VIJAYAWADA-520 002

IN THE COURT OF THE HONOURABLE SENIOR CIVIL JUDGE, PRODDATUR
I.A.No.81/2021
I.A.No.609/2011 Review Petition)]
O.S.No.53/2001

1. Dr.M.Tyagaraja Reddy, aged about 71 years, Son of M.Seshadri Reddy, Medical Profession, residing at H.No.3/107, T.B.Road, Proddatur Town, Kadapa District.
2. Amar Hospitals Limited, Rep.by its Chairman, Dr.M.Tyagaraja Reddy, aged about 71 years, son of M.Seshadri Reddy, Reising at Vinayak Nagar, Kadapa City, Kadapa District.
...Petitioners/(Petitioner in Review Petition)/Defendants
Vs
Smt.G.Ratnamma, aged about 67 years, wife of G.Rama Chandra Reddy, House wife, residing at Vijayawada, Krishna District.
...Respondent/Plaintiff
నోటీసు
పై దావాలో రాజశ్రీ కోర్టు వారు 21/11/2019 నాడు I.A.No.609/2011 రివ్యూ పిటిషన్‌ను డిస్మిస్ క్రింద డిస్మిస్ చేసియున్నారు. అట్టి పిటిషన్‌ను రీస్టోర్ చేయమని రీస్టోరేషన్ పిటిషన్ దాఖల చేయుటలో గల ఆలస్యమును మన్నించమని పిటిషనరు పై పిటిషన్ దాఖలు చేసి ఉన్నారు. అట్టి పిటిషన్ 4/9/2024న వాయిదా వున్నది. అట్టి పిటిషన్‌లో మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న ఎడల మీరు 4/9/2024న ఉదయం 10.30 గం.లకు హాజరై తెలుపుకోవలసినది. లేనంతట మీకు పరోక్షముగా తీర్మానించబడును.
వాయిదా తేది: 04/09/2024
//By Order of the Court//
A.S.VENKATA RATHNAM
Advocate, Proddatur.
Cell: 9440771899.

IN THE COURT OF THE HONOURABLE SENIOR CIVIL JUDGE, PRODDATUR
I.A.No.72/2021
I.A.No.596/2011 Review Petition)]
O.S.No.42/2001

1. Dr.M.Tyagaraja Reddy, aged about 71 years, Son of M.Seshadri Reddy, Medical Profession, residing at H.No.3/107, T.B.Road, Proddatur Town, Kadapa District.
2. Amar Hospitals Limited, Rep.by its Chairman, Dr.M.Tyagaraja Reddy, aged about 71 years, son of M.Seshadri Reddy, Reising at Vinayak Nagar, Kadapa City, Kadapa District.
...Petitioners/(Petitioner in Review Petition)/Defendants
Vs
G.Rama Chandra Reddy, aged about 71 years, son of G.Jayaram Reddy, Residing at Vijayawada, Krishna District.
...Respondent/Plaintiff
నోటీసు
పై దావాలో రాజశ్రీ కోర్టు వారు 21/11/2019 నాడు I.A.No.596/2011 రివ్యూ పిటిషన్‌ను డిస్మిస్ క్రింద డిస్మిస్ చేసియున్నారు. అట్టి పిటిషన్‌ను రీస్టోర్ చేయమని రీస్టోరేషన్ పిటిషన్ దాఖల చేయుటలో గల ఆలస్యమును మన్నించమని పిటిషనరు పై పిటిషన్ దాఖలు చేసి ఉన్నారు. అట్టి పిటిషన్ 4/9/2024న వాయిదా వున్నది. అట్టి పిటిషన్‌లో మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న ఎడల మీరు 4/9/2024న ఉదయం 10.30 గం.లకు హాజరై తెలుపుకోవలసినది. లేనంతట మీకు పరోక్షముగా తీర్మానించబడును.
వాయిదా తేది: 04/09/2024
//By Order of the Court//
A.S.VENKATA RATHNAM
Advocate, Proddatur.
Cell: 9440771899.

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 3
బుధవారం 21 ఆగస్టు 2024

జూనియర్ వైద్యురాలి హత్యపై నిరసనలు

ఉయ్యూరులో నిరసనలో పాల్గొన్న ప్రజాసంఘాల నాయకులు

కంకిపాడులో ర్యాలీ నిర్వహిస్తున్న ఎంఎల్ఏ బోడే ప్రసాద్

ప్రజాశక్తి-ఉయ్యూరు : కలకత్తాలో మహిళా వైద్యురాలు పై హత్యాచారాన్ని ఖండిస్తూ మంగళవారం ఉయ్యూరు సెంటర్లో సిఐటియు ,ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని, మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను ఖండించాలని కోరుతూ,మహిళలపై ప్రభుత్వాలు భద్రత పెంచాలని, మహిళల పట్ల రక్షణ కల్పించాలని పలు నినాదాలు చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎంజిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే శివ నాగేంద్రం, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు పి రజిని జిల్లా సహాయ కార్యదర్శి బి కీర్తి కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు వి.ఝాన్సీ, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బి రాజేష్, కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి పి రంగారావు నాయకులు వాకా రామచంద్రరావు శీలం నారాయణ మధ్యాహ్నం భోజనం పథకం మండల నాయకురాలు ఝాన్సీ, విజయ రాణి యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పివి రమణ, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు కనకరత్నం, విజయ రాణి ఇందిరా, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు బసవంతీ, సత్యవతి, కస్తూరి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కంకిపాడు : కలకత్తాలో జరిగిన జూనియర్ డాక్టర్ సామూహిక అత్యాచారం ఘటనకు నిరసనగా తాడిగడప నుండి పోరంకి వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెనమలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బోడె ప్రసాద్, తాడిగడప మున్సిపాలిటీ జనసేన అధ్యక్షులు గణేష్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని తమ సంఘీభావాన్ని తెలియజేశారు.

ప్రజాశక్తి-చల్లపల్లి : వైద్యురాలిపై అత్యాచారం చేసిన నిందితులకు మరణశిక్ష విధించాలని ఏపీ మహిళా సమా ఖ్య జిల్లా కార్యదర్శి మలుపెద్ది రత్న కుమారి డిమాండ్ చేసారు. చల్లపల్లి మండలం వక్కలగడ్డ లో కమలా నెహ్రు మహిళా మండలి ఆధ్వర్యంలో సోమ వారం కోల్ కత్తాలో వైద్యురాలి పై జరిగిన అత్యాచార ఘటన ఖండిస్తూ కొవ్వత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రత్న కుమారి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లు గడుస్తున్నా మహిళలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు అందని ద్రాక్షగానే ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.. కోల్కతాలో జరిగిన హత్యాచారం వంటి ఘటనలు పునరావతం కాకుండా తక్షణం కేంద్ర రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వల్లూరు ఉమా, మహిళా సమైక్య నాయకులు అట్లూరి స్వరూప, మైనేనికమల, వెల్లంకి శ్రీదేవి, కుర్రా అరుణ, వెలివెల మాధవి పాల్గొన్నారు.

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : కలకత్తాలో జూనియర్ డాక్టర్‌పై జరిగిన హత్య కు నిరసనగా జనసేన పార్టీ మచిలీపట్నం ఇంచార్జ్ బండి రామకష్ణ ఆద్వర్యంలో సోమవారం రాత్రి మచిలీపట్నం లోని స్థానిక కోనేరు సెంటర్లో మానవహారం కొవ్వొత్తుల ప్రదర్శనతో నిరసన తెలిపారు. పోలీసు వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కోల్పోక ముందే జరిగిన ఘటనకు కారణమైన బాధితులను కఠినంగా శిక్షించాలన్నారు.

ఇంజినీరింగ్ అసిస్టెంట్‌కు అభినందనలు

ప్రజాశక్తి-చల్లపల్లి : ఉత్తమ సేవలు అందిస్తున్న ఇంజినీరింగ్ అసిస్టెంట్ బాబ్జి ఆదర్శనీయులని ఎంపీపీ కోట విజయరాధిక అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీలో చురుకైన పాత్ర పోషించిన చల్లపల్లి గ్రామ సచివాల యం-2 ఇంజనీరింగ్ అసిస్టెంట్ సీహెచ్.బాబ్జి డీ.ఆర్.డీ.ఏ-సెర్ప్ అధికారుల సిఫార్సు మేరకు జిల్లా కలెక్టర్ డీ.కే.బాలాజీ నుండి ప్రశంసా పత్రం అందుకున్న సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ విజయరాధిక, ఎంపీడీఓ చేకు చిన రాట్నాలు, ఈఓఆర్డీ అశోక్ సత్కరించి అభినందనలు తెలిపారు.

దూరవిద్యతో మంచి భవిష్యత్తు

ప్రజాశక్తి-ఘంటసాల : దూరవిద్య ద్వారా చదువు మంచి భవిష్యత్తునిస్తుందని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ ఎం.డేవిడ్ రాజు పేర్కొన్నారు. మంగళవారం కష్ణాజిల్లా ఘంటసాల మండల జడ్పీ హై స్కూల్ (ప్లస్)కు విచ్చేసిన ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం (దూర విద్యా విధానం) ద్వారా పదో తరగతి చదివేందుకు పాఠశాలలకు రాలేని వారికి, ఇంటర్మీడియట్ చదువుకునే వారికి మంచి అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి విద్యార్హత లేకున్నా పదో తరగతి చదువుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం వీలు కల్పిస్తున్నట్లు తెలిపారు. మార్చి - 2025 సంవత్సరంలో పరీక్షలు రాసేందుకు ప్రస్తుతం అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతుందని, ఈనెల 27, 28 తేదీల్లో ఫీజు చెల్లించాలని ఆయన తెలిపారు. పదో తరగతిలో చేరే విద్యార్థులకు ఎలాంటి విద్యార్హత అవసరం లేదని, కేవలం పుట్టినరోజు సర్టిఫికెట్ అవసరం అవుతుందని తెలిపారు.

ఇంటర్మీడియట్ చదువుకోవాలనుకునే విద్యార్థులు టెన్త్ క్లాస్ పాసైన సర్టిఫికెట్లు సమర్పించాలని తెలిపారు. అనంతరం పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి -1 ఎన్ శివశంకరరావు విద్యాశాఖ అధికారి - 2 ఎండి.మోమిన్, పాఠశాల హెచ్ఎం శ్రీరంగవల్లి, డివో ఆఫీస్ డేటా ఎంట్రీ ఆపరేటర్ ఏ.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మచిలీపట్నం కౌన్సిల్లో ప్రొటోకాల్‌పై రగడ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్నం నగరపాలక సంస్థలో కౌన్సిల్ ఉందన్న విషయాన్ని అధికారులు మరిచిపోయినట్టున్నారని నగరంలో జరిగే అభివద్ధి కార్యక్రమాలు విషయాలు కౌన్సిల్ ఆమోదం లేకుండానే చేస్తున్నారని వైకాపా కార్పొరేటర్ మేకలసుధాకర్‌తో పాటు పలువురు కార్పొరేటర్లు మంగళవారం మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ అధ్యక్ష తన జరిగిన కౌన్సిల్ సమావేశంలో లేవనెత్తారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న మచిలీపట్నం మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని వైసీపీ కార్పొరేటర్లు డిమాండ్ చేశారు. కొంత మంది అధికారులు కౌన్సిల్ ఉందన్న విషయాన్ని మరచి సొంత నిర్ణయాలు తీసుకుంటున్నారని మండిపడ్డారు. దీనిపై స్పందించిన టిడిపి కార్పొరేటర్లు సమత కీర్తి,దేవరపల్లి అనిత,అన్నం ఆనంద్‌లు గతంలో మీరు ఎలా వ్యవరించారో ఒకసారి గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. అప్పుడు కౌన్సిల్ ఉందన్న విషయం మీకు తెలీదా అప్పుడు మమ్మల్ని గుర్తించారా.. ప్రొటోకాల్ పాటించారా చెప్పాలని ప్రశ్నించారు. వార్డులో చేసే పనులకు కూడా తమను ఆహ్వానిచలేదనడంతో కొద్ది సేపు అధికార ప్రతిపక్ష పార్టీల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ప్రధాన లైన్లలో తీస్తున్నారని కౌన్సిల్ పెట్టకుండా ఆమోదం లేకుండా ఎవరికి చెప్పి తీస్తున్నారని ఐకాప కార్పొరేటర్లు ప్రశ్నించడంతో కమిషనర్ బాపిరాజు జోక్యం చేసుకొని ప్రజా ప్రయోజనాలు దష్టిలో ఉంచుకొని డ్రెయినేజీ లలో సిల్టు తియిస్తున్నమని బదులిచ్చారు. అనంతరం 12 అంశాలతో కూడిన అజండాను ఆమోదం తెలిపారు.

దోమల మందు పిచికారీ

ప్రజాశక్తి-గన్నవరం : 'మంచం పట్టిన పల్లెలు' శీర్షికతో ప్రజాశక్తి లో వచ్చిన వార్త కథనానికి వైద్య ఆరోగ్యశాఖ, అల్లాపురం పంచాయతీ అధికారులు స్పందించారు. మంగళవారం గ్రామంలో మురుగు కాలవల్లో దోమల మందు పిచికారి చేశారు. దోమలు పుట్టకుండా చర్యలు తీసుకుంటున్నామని ఉపసర్పంచ్ అవుటపల్లి శివప్రసాద్ తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి మందులు పంచుతున్నట్లు చెప్పారు. మురుగు కాల్వలను గుర్తించి నీరు లేకుండా చేయడంతో పాటు మందు చల్లిస్తున్నట్లు తెలిపారు. పెదవుటపల్లి పీహెచ్సీ డాక్టర్ కరి ముల్లా, ఏఎన్ఎం శ్రీదేవి, ఆశా వర్కర్ సుజాత పాల్గొన్నారు.

దోమల మందు చల్లిస్తున్న ఉపసర్పంచ్

ఆరు కిలోల గంజాయి పట్టివేత

ప్రజాశక్తి - గుడివాడ : కృష్ణాజిల్లా ఎస్‌పి గంగాధర్‌రావు ఆదేశాల మేరకు, గుడివాడ ఇన్చార్జి డియస్‌పి మహబూబ్ అబ్దుల్‌సుభాని, బందరు సిసిఎస్ డియస్‌పి సుభాష్ ఆధ్వర్యంలో గుడివాడ రూరల్ సీఐ సోమేశ్వరరావు, గుడివాడ సిసిఎస్ సిఐ రమణమ్మ పర్యవేక్షణలో గుడివాడ రూరల్ ఎస్సై చంటిబాబు తన సిబ్బందితో కలిసి శ్రీకాళహస్తి కాలనీ సమీపంలో గంజాయి పట్టుకున్నట్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ చంటిబాబు మాట్లాడుతూ శ్రీకాళహస్తి కాలనీ సమీపంలో ద్రోణాదుల వారి వీధికి చెందిన (మైనర్)ను తాసిల్దార్ సమక్షంలో అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అతని వెంట వచ్చిన ఇద్దరు వ్యక్తులు తప్పించుకొని పరారైనట్లు తెలిపారు. మైనార్ వద్ద పాడేరు నుంచి తీసుకొచ్చిన 6 కేజీల 300గ్రా గంజాయిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మైనర్‌ను జువనైల్ హోంకు తరలిస్తునట్లు, పరారీలో ఉన్న ఇద్దరు ముద్దాయిల కోసం రెండు ప్రత్యేక బందాలు ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టినట్లు తన ప్రకటనలో తెలిపారు.

పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-అవనిగడ్డ : బ్రూ సెల్లోసిస్ వ్యాధి నియంత్రణ టీకాల కార్యక్రమాన్ని పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ సూచించారు. మంగళవారం అవనిగడ్డ లోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద పశు సంవర్ధక శాఖ అవనిగడ్డ సబ్ డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ బొందు సాంబశివరావు ఆధ్వర్యంలో జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం ద్వారా బ్లూ సెల్లోసిస్ వ్యాధి నియంత్రణ టీకాల కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. టీకాల ఆవశ్యకత ప్రచార పోస్టర్లను ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ తో పాటు నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ చికిత్స లేని బ్లూ సెల్లో సిస్ వ్యాధి నియంత్రణకు పశుపోషకులు తప్పనిసరిగా తమ జీవాలకు టీకాలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ సాంబశివరావు, అవనిగడ్డ సబ్ డివిజన్ పరిధిలోని పశువైద్యాధికారులు పాల్గొన్నారు

వచ్చే నెల 25న వాలీబాల్ పోటీలు

ప్రజాశక్తి-గన్నవరం : ది. గూడవల్లి వెంకట సుబ్బయ్య ఎంప్లాయిస్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో సెప్టెంబర్ 25 తేదీన "వన్డే కప్ వాలీబాల్ టోర్నమెంట్" పోటీలను నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ సభ్యులు, పోటీల కార్యనిర్వాహక కార్యదర్శి బొమ్మదేవర సత్యనారాయణరావు మంగళవారం పత్రికలకు తెలిపారు. గన్నవరం మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, ఆహ్వాన ప్రభుత్వ పాఠశాలల బాల, బాలికలు ఈ పోటీలలో పాల్గొనేందుకు అర్హులని ఆయన తెలిపారు. మండలం లోని ప్రదాన ఉపాధ్యాయులు అందరూ ప్రోత్సాహించాలని అలాగే వ్యాయామవిద్య ఉపాధ్యాయులు మీ యొక్క విద్యార్థులను సిద్ధం చేయాలనీ సత్యనారాయణ కోరారు.కాగా ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు కప్ సొంతమవుతుంది. ప్రతి సంవత్సరం రోలింగ్ షీల్డ్ గెలస్తేనే సొంతమవుతాయి. వివరాలకు 9441061808 నెంబర్ లో సంప్రదించాలని తెలిపారు.

గుడివాడ-1 టౌన్ సిఐగా శ్రీనివాస్

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ 1టౌన్ స్టేషన్ హోస్ అఫిసర్‌గా కొండపల్లి శ్రీనివాస్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో విఆర్‌లో ఉన్న శ్రీనివాస్ బదిలీపై గుడివాడ 1టౌన్ సిఐగా భాధ్యతలు తీసుకున్నారు.

ఐటిఐలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - గుడివాడ : ప్రభుత్వ, ప్రైవేటు ఐటిఐ కళాశాలలో 3వ విడత అడ్మిషన్స్‌కి రిజిస్టరు చేసుకోవాలని కెబిఆర్ ప్రభుత్వ శిక్షణా సంస్థ ప్రిన్సిపాల్ ఎల్ గౌరిమణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా 8వ తరగతి, 10వ తరగతి పాస్ అయిన అభ్యర్థులకు 3వ విడత అడ్మిషన్స్ దరఖాస్తు కొరకు ఐటిఐ.ఎపి.జివొవి.ఇన్ వెబ్సైట్‌లో ఈనెల 28వ తేదీ లోపుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అలాగే ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో వెరిఫికేషన్ చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఐటిఐలో ఆగస్టు 29వ తేదీ, ప్రైవేట్ ఐటిఐలో ఆగస్టు 31వ తేదీలలో అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో హాజరు కావాలని, ఇతర వివరాలకు 08674-295953,8297574757, 998516255 నంబర్లకు సంప్రదించాలని గౌరిమణి ప్రకటనలో తెలియజేశారు.

వయనాడ్ బాధితులకు సాయం

విజయవాడ : కేరళ రాష్ట్ర వయనాడ్ విపత్తు బాధితుల సహాయార్థం ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (ఎపిఆర్‌పిఎ) విజయవాడ శాఖ పెన్షనర్లు, సిద్ధార్థ వాకర్స్, గ్రీన్ ఫీల్డ్ కోర్ గ్రూప్ మెంబెర్స్ నుండి ఎన్ఎ శాస్త్రి సహాయ నిధి అందజేశారు. ఎపిఆర్‌పిఎ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు ఆధ్వర్యంలో వసూలు చేసిన రూ.10,200 లు సిపిఎం రాష్ట్ర కార్యాలయం ద్వారా కేరళ రాష్ట్ర ముఖ్య మంత్రి సహాయనిధికి పంపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ నాయకులు వి.రాజేశ్వరరావు, బిడిఆర్ రెడ్డి పాల్గొన్నారు.

ఎంపి కేశినేని చిన్నికి అభినందనలు

ప్రజాశక్తి - కంచికచర్ల : ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)ని కంచికచర్ల సర్పంచ్ వేల్పుల సునీత, మండల టిడిపి అధ్యక్షుడు కోగంటి బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం విజయవాడలోని ఎంపిని కలిసి పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వేల్పుల శ్రీనివాసరావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న 'కమిటీ కుర్రోళ్లు' చిత్ర బృందం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మను ప్రముఖ చిత్రనటులు, నిర్మాత కొణిదెల నిహారిక, 'కమిటీ కుర్రోళ్ళు' చిత్ర బృందం మంగళవారం శ్రీ అమ్మవారి ఆలయానికి విచ్చేశారు. ఆలయ అధికారులు వీరికి అమ్మవారి దర్శనం కల్పించారు. తదుపరి వీరికి వేదపండితులచే వేదాశీర్వచనం కల్పించిన అనంతరం ఆలయ ఈవో కె.ఎస్. రామారావు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం, అమ్మవారి చిత్రపటం అందజేశారు.

రూ. 5 లక్షలు విరాళం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి వెంకటేశ్వరనగర్, రాజమండ్రికి చెందిన బూరుగుపల్లి శ్రీనివాసరావు రూ.1,25,000లను, బి.వెంకట్ తిమ్మరాజు పేరున, రూ.1,25,000 లను, బి.శివరామకృష్ణ ప్రసాద్ పేరున, బూరుగుపల్లి రామారావు రూ.1,25,000లను, నితీష్ కృష్ణ పేరున రూ.1,25,000లను, బి.తిమ్మరాజు పేరున మొత్తం వెరసి రూ.5 లక్షలు శ్రీ అమ్మవారి ఆలయంలో జరుగు శాశ్వత అన్నదానానికి విరాళంగా ఆలయ ఈవో కె.ఎస్.రామారావుని మంగళవారం కలిసి అందజేశారు. ఆలయ అధికారులు వీరికి శ్రీ అమ్మవారి దర్శనం, వేదపండితులచే వేదాశీర్వచనం కల్పించగా ఆలయ ఈవో శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రము, చిత్రపటం అందజేశారు.

శ్రీదేవి కరుమారి అమ్మన్‌ను దర్శించుకున్న సిఐ

ప్రజాశక్తి - భవానీపురం :

శ్రీ దేవీ కరుమారి అమ్మన్ అమ్మవారిని టూటౌన్ సిఐ ఎస్.కొండలరావు దర్శించుకున్నారు. విజయవాడ వెస్ట్ జోన్ పరిధిలోని టూటౌన్ పోలీసు స్టేషన్ సిఐగా బాధ్యతలు చేపట్టిన ఎస్.కొండలరావు సోమవారం రాత్రి మిల్క్ ఫ్యాక్టరీ సమీపంలో ఉన్న సివిఆర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద ఉన్న శ్రీ దేవీ కరుమారి అమ్మన్ శక్తి పీఠంను సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సిఐ కొండలరావుకి శక్తి పీఠం పీఠాధిపతులు, కరుమారి దాసు, ఆయన బృందం ఆలయ సంప్రదాయం ప్రకారం ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ గోపరాజు తదితరులు పాల్గొన్నారు. శ్రావణ పూర్ణిమ సందర్భంగా శక్తి పీఠంలో అన్నదానం నిర్వహించారు.

ఎన్‌టిటిపిఎస్ చీఫ్ ఇంజనీర్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఎపిఎస్ఇబి ఎస్‌సి అండ్ ఎస్‌టి ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ డాక్టర్ ఎన్‌టిటిపిఎస్ బ్రాంచ్ ఆధ్వర్యంలో చీఫ్ ఇంజనీర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ ఎన్‌టిటిపిఎస్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ (ఓఅండ్ఎం) టి.నాగరాజు ఉద్యోగులతో కలిసి కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం ఉద్యోగులందరూ చీఫ్ ఇంజనీర్‌కు పూలమాలలతో పుష్పగుచ్ఛాలతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చీఫ్‌ఇంజనీర్ (ఓఅండ్ఎమ్) నాగరాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ప్రెసిడెంట్ ఎం.ఉమా విజయ్ చంద్, సెక్రటరీ సాల్మన్ శాస్త్రి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సత్యప్రసాద్, పాపారావు డిఇలు గోపికృష్ణ, సురేష్ బాబు, బాలకృష్ణ, మహిళా ప్రతినిధులు లత, అహల్య దేవి, పాల్గొన్నారు.

22న మినీ జాబ్ మేళా

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ :

ఈ నెల 22న అనగా గురువారం జిల్లా ఉపాధి కార్యాలయంలో మినీ జాబ్ మేళా ప్రభుత్వ ఐటిఐ కాలేజి ఆవరణలో జిల్లా ఉపాధి కల్పన శాఖ, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో మినీ బాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి దేవరపల్లి విక్టర్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్‌మేళాను ఉమ్మడి కృష్ణ జిల్లా నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగపరుచుకోవాలని ఆయన కోరారు. ఈ మినీబాబ్ మేళాలో జీనియస్, ఎస్‌ఐఎస్ లిమిటెడ్, డిమార్ట్, ఫ్లిప్ కార్ట్, విజేత, హాయ్ బ్లూ మొడ్యూలేటర్ తదితర కంపెనీల్లో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. కావున జిల్లాలోని పదో తరగతి ఐటిఐ డిప్లమా, ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన 18 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల లోపు నిరుద్యోగుల పూర్తి బయోడేటా ధ్రువ పత్రాలు జిరాక్స్ కాపీలు ఆధార్ కార్డుతో నేరుగా ఇంటర్వ్యూలకు హాజరుకావాలని తెలిపారు.ఎంపికైన అభ్యర్థులకు 12 వేల నుండి 20వేల వరకు వేతనం లభిస్తుందని తెలియజేశారు. ఆసక్తి గల అభ్యర్థులు www.ncs.gov.in వెబ్ సైట్లో వివరములు నమోదు చేసుకోగలరని తెలిపారు.ఇతర వివరములకు 8142416211 (వాట్సప్ కాల్ మాత్రమే)నెంబర్‌ను సంప్రదించవచ్చని అన్నారు.

శ్రీగౌతమ్ విద్యార్థినులకు బహుమతుల పంపిణీ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఇటీవల జరిగిన నృత్యపోటీల్లో గెలుపొందిన శ్రీ గౌతమ్ విద్యార్థినుల అభినందన సభ కార్యక్రమం మంగళవారం పాఠశాలలో జరిగింది. ఈ సందర్భంగా స్కూల్ డైరక్టర్ ఎన్.సూర్యారావు వారికి అభినందనలు తెలియచేసి బహుమతులను అందచేశారు. వీరిలో తొమ్మిదవ తరగతి చదువుతున్న అమృతవర్షిణి ఉత్తరప్రదేశ్‌లోని బృందావనంలో సవన్‌జూలా ఉత్సవ్‌లో పాల్గొని మొదటి బహుమతిగా జ్ఞాపిక, ప్రశంసాపత్రం గెలుపొందింది. ఎనిమిదో తరగతి చదువుతున్న ఎల్.భవానీ ఏలూరులో జరిగిన అభినయ నృత్యభారతి నర్తన-2024తో సత్కరించారు. ఎనిమిదో తరగతి చదువుతున్న పి.లక్ష్మీ కనకదుర్గాసాయిని బసవనంది అవార్డుతో శ్రీవాగ్దేవి కూచిపూడి నృత్యాలయవారు విజయవాడ హనుమంతరావు గ్రంధాలయంలో జరిగిన కార్యక్రమంలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ పి.తులసి, విద్యార్థినీ విద్యార్థులు తల్లితండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

బహుమతులందజేస్తున్న డైరెక్టర్ సూర్యారావు, ప్రిన్సిపాల్ తులసి

దాడి కేసులో జైలు

ప్రజాశక్తి - విజయవాడ : అజిత్ సింగ్‌నగర్ పోలీస్ స్టేషన్లో నమోదైన క్రైం.నెంబర్ 740/2023 సెక్షన్ 307 ఐపిసి కేసులో నిందితుడైన విజయవాడ సింగ్‌నగర్‌కు చెందిన గుంజా కృష్ణ (41)పై నేరం ఋజువైనందున మంగళవారం 7వ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జ్ నాగేశ్వర రావు నిందితునికి తొమ్మిది నెలలు జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు. ఈ కేసుకు సంబంధించి 2023 నవంబర్ 24 సాయంత్రం సమయంలో దుర్గగుడి చైర్మెన్ కర్నాటి రాంబాబు తన తండ్రి చనిపోయిన సందర్భంగా అజిత్ సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని స్మశానంలో పనిచేసే ఇద్దరు వ్యక్తులు డబ్బులు అడుగగా చెరొక రూ.100 ఇచ్చినట్లు, మరొక వ్యక్తి అడుగగా ఇంకా డబ్బులు కావాలని అడిగాడు. చిల్లర లేదని చెప్పి వెళుతున్న సమయంలో ఆ వ్యక్తి గాజుసీసాతో పొట్ట ఎడమవైపు పొడిచారు. బాధితుని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేయగా నిందితునికి కోర్టులో తొమ్మిది నెలలు జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వై.జేమ్స్, సి.యమ్.ఎస్. ఇన్‌స్పెక్టర్ సత్య శ్రీనివాస్, అజిత్ సింగ్ నగర్ ఇన్స్పెక్టర్, సి.యమ్.ఎస్ సిబ్బంది పర్యవేక్షణలో 9 మంది సాక్షులను విచారించారు.

రైస్ పుల్లింగ్ కాయిన్ తయారీలో ముగ్గురు అరెస్టు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో రైస్ పుల్లింగ్ జరిగినట్లు వచ్చిన సమాచారం మేరకు పోలీసులు మంగళవారం ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. టూటౌన్ పోలీసు స్టేషన్ సిఐ ఉత్తర్వుల మేరకు వారి సిబ్బంది, ఎస్ఐ వైస్సార్ కాలనీలో మంగళవారం రాత్రి గస్తీ తిరుగుతుండగా వైస్సార్ కాలనీ మస్జీద్ పక్కన నలుగురు వ్యక్తులు గుమ్మిగుడి ఉండడం గమనించారు. దాంతో ఎస్ఐ, సిబ్బంది వారిని విచారించుటకు వారి వద్దకు వెళ్తుండగా వారు పోలీసులను చూసి అక్కడ నుండి పారిపోయేందుకు ప్రయత్నించారు. దీంతో సిఐ, సిబ్బంది సహాయంతో వారిని పట్టుకొని విచారించగా అందులో వైఎస్ఆర్ కాలనీకి చెందిన ఆకన రాజు అను వ్యక్తి రైస్ పుల్లింగ్ కాయిన్ తయారు చేస్తున్నట్లుగా మిగిలిన వారు దానిని అమ్మడంలో సహాయం చెయ్యడానికి వచ్చినట్లుగా పోలీసుల విచారణలో తేలింది. వారిని అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు సిఐ ఏడుకొండలు తెలిపారు.

ఈ-పంట నమోదు చేసుకోండి

ప్రజాశక్తి -తిరువూరు : ఖరీఫ్ సీజన్లో పంటలు సాగు చేసే రైతులు ఈ పంటలు వివరాలు నమోదు చేసుకోవాలని తిరువూరు మండల వ్యవసాయ అధికారిణి పద్మ సూచించారు. మంగళవా రం మండలంలోని పలు గ్రామాల్లో ఈ-పంట నమోదు పరిశీలించిన ఆమె రైతులకు పలు సూచనలు ఇచ్చారు. రైతు సేవ కేంద్రాల్లో తప్పక తమ పంటల వివరాలను నమోదు చేయించుకున్న రైతులకే ప్రభుత్వ పరమైన పథకాలు వర్తిస్తాయని తెలిపారు. అన్ని రైతు సేవ కేంద్రాల్లో తమ సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు.

పేద విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ

ప్రజాశక్తి, వన్‌టౌన్ : స్థానిక చిట్టినగర్ సమీపంలోని కెఎల్‌రావునగర్‌లో ఉన్న పుచ్చలపల్లి లీల సుందరయ్య మున్సిపల్ స్కూల్‌లో స్వర్గీయ కొరగంజి భ్రమరాంబ 55వ జయంతి, డాక్టర్ పిళ్ళా నరసింహ పాత్రుడు- వెంకట లక్ష్మి (మున్ని) దంపతుల వర్ధంతి సందర్భంగా బిజెపి నాయకులు కొరగంజి భాస్కరరావు, పిళ్ళా అమితవిక్రమ్ ఆధ్వర్యంలో స్కూల్ నందు చదువుతున్న విద్యార్థులు, అంగన్వాడీ పిల్లలు 150 మందికి నోటుబుక్స్, స్కేల్స్, పెన్సిల్స్, రబ్బర్లు, చాక్లేట్లు, బాల్స్, అరటిపళ్ళు వగైరా పిల్లలకు పంపిణీ చేశారు. స్టాండ్‌తో బ్లాక్ బోర్డు స్కూల్‌కి విరాళంగా సమర్పించారు. బిజెపి జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, స్కూల్ ప్రిన్సిపల్ పిళ్ళా పావని పల్లవి, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు గుర్రం కొండ, పోతిన బేసికంటేశ్వరుడు ఉన్నారు.

సోనీ నుంచి బ్రావియా9 4కె టెలివిజన్ సిరీస్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : తమ అత్యాధునిక ఎక్స్‌ఆర్ బ్యాక్‌లైట్ మాస్టర్ డ్రైవ్‌తో లోడ్ చేయబడిన తాజా ఫ్లాగ్‌షిప్ మినీ ఎల్‌ఈడి టెలివిజన్ సిరీస్ బ్రావియా9ను ఆవిష్కరించినట్లు సోనీ షోరూం ప్రతినిధి కె .పాపారావు ఒక ప్రకటనలో తెలిపారు. అధునాతన ఏఐ ప్రాసెసర్ ఎక్స్‌ఆర్ శక్తివంతమైన, ఈ అత్యాధునిక టెలివిజన్ సిరీస్ అసమానమైన లీనమయ్యే అనుభవాన్ని అందించడానికి రూపొందించబడింది అన్నారు.. కొత్త బ్రావియా9 సిరీస్ 189 సెం.మీ. (75), 215 సెం.మీ. (85) స్క్రీన్ పరిమాణంలో అందుబాటులో ఉంటుందని తెలిపారు. బ్రావియా 9 సిరీస్‌లోని అధునాతన ఏఐ ప్రాసెసర్ ఎక్స్‌ఆర్ దృష్టి, ధ్వని మానవ అవగాహనను అర్థం చేసుకోవడం ద్వారా వీక్షణను విప్లవాత్మకంగా మారుస్తుంది.అని తెలిపారు

నూతన కార్యవర్గం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : విజయవాడ చిల్డ్రన్స్ స్కూల్స్, టుటోరియల్స్ అసోసియేషన్ - కొండపల్లి డివిజన్ కార్యవర్గం ఎన్నిక మంగళవారం నిర్వహించారు. నాగార్జున విద్యానికేతన్ పాఠశాలలో అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు దేవినేని కిషోర్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో డివిజన్ ఎన్నిక జరిగింది. కొండపల్లి డివిజన్ అధ్యక్షులుగా జోనికుమారి, నాగార్జున విద్యాసంస్థలు కార్యదర్శిగా జనాబ్ మహమ్మద్ హబీబుల్లా, ఆదర్శ విద్యానికేతన్ కోశాధికారిగా

ఎస్.విఎస్.ఎస్.ప్రసాద్, టాలెంట్ హైస్కూల్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో స్కూల్ అధినేతలు వి.మురళీమోహన్, యం.యెషయాబాబు, పి.కె.సాంబశివ రావు, కె.మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

మరమ్మతులు సరే... రాళ్లకుప్పల సంగతేంటి ?

ప్రజాశక్తి - వన్‌టౌన్ : వన్‌టౌన్ పాతబస్తీ 37వ డివిజన్‌లోని శంకర్ కేఫ్ దగ్గర ప్రమాదంగా ఉన్న కలవర్టును విఎంసి అధికారులు మరమ్మతులు చేసి చాలా రోజులు కావస్తున్నా, అదే ప్రాంతంలో పడవేసిన పనికిరాని రాళ్ళ కుప్పను తీయటం మరిచారని స్థానికులు, వాహనదారులు వాపోతున్నారు. సంబంధిత ఏఇకి ఈ విషయమై ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకున్న పరిస్థితి లేదని వ్యాపారి, మాజీ కార్పొరేటర్ ఉత్తమ్ చంద్ బండారి 'ప్రజాశక్తి' వద్ద వాపోయారు. నిత్యం శంకర్ కేఫ్ ప్రాంతం బాగా రద్దీగా ఉంటుంది. వాహనదారులకు, పాదచారులకు అడ్డంకిగా ఉందన్న విషయం నిత్యం ఆ ప్రాంతంలోని రోడ్లను శుభ్రం చేయిస్తున్న విఎంసి శానిటరీ ఇన్‌స్పెక్టర్ కూడా పట్టించుకోక పోవటంపై స్థానికులు, వాహన దారులు మండిపడుతున్నారు, ఇప్పటికైనా సంబంధిత కల్వర్ట్ వద్ద వున్న రాళ్ళ కుప్పలను తొలగించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

పెట్రోల్ బంకుల తనిఖీ

జగ్గయ్యపేట : మెటికల శ్రీనివాసరావు గ్రీవెన్స్‌లో చేసిన ఫిర్యాదు మేరకు అసిస్టెంట్ సప్లయిస్ ఆఫీసర్ చల్లా లక్ష్మీ నారాయణ రెడ్డి, అసిస్టెంట్ కంట్రోల్ లీగల్ మెట్రాలజీ ఆఫీసర్ యన్.యు.భాను ప్రసాద్‌లు పట్టణం, చిల్లకల్లు, షేర్ మహమ్మద్ పేట క్రాస్ రోడ్డులోని పెట్రోల్ బంకులను మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు బంకులలో వినియోగదారుల విజ్ఞప్తి మేరకు అధునాతన టెక్నాలజీని ఉపయోగించు కోవాలని, ప్రతి బంకులో ఉచిత గాలి మెషన్లను వినియోగంలోకి తీసుకుని రావాలని, టాయిలెట్స్, మరుగుదొడ్లను అందుబాటులో ఉంచాలని, ప్రభుత్వ నిబంధనల మేరకు వినియోగదారులకు పెట్రోల్ బంకుల అందించాల్సిన ఉచిత సేవల బోర్డులను ప్రతి బంకులో ఏర్పాటు చేయాలని తెలిపారు.

యాజమాన్య పద్ధతులతో 'వయ్యారి భామ' నిర్మూలన

జగ్గయ్యపేట: మండలంలోని గరికపాడు డాక్టర్. కె.ఎల్ రావు కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్. ఎస్.కృష్ణంరాజు అధ్యక్షతన వయ్యారిభామ వారోత్సవాలు ఆగస్టు 16 నుండి 22 వరకు నిర్వహించినట్లు తెలిపారు. ఈ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం గరికపాడు కృషి విజ్ఞాన కేంద్రంలో వయ్యారి భామ నిర్మూలనపై కెవికె శాస్త్రవేత్తలు, సిబ్బంది, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ కృష్ణంరాజు మాట్లాడుతూ ఈ కలుపు మొక్కను కాంగ్రెస్ గడ్డి, క్యారెట్ గడ్డి, నక్షత్రం గడ్డి, మొక్కపొల్ల మొక్క తదితర పేర్లతో వయ్యారి భామను పిలుస్తారని తెలిపారు. ఈ మొక్క అమెరికా నుంచి దిగుమతి చేసుకున్న గోధుమలు ద్వారా భారత దేశంలో ప్రవేశించి పెను సమస్యగా మారిందని తెలిపారు. ఈ మొక్క మనుషులకు చర్మవ్యాధులు, ఊపిరితిత్తులు వ్యాధిని కలుగజేస్తుందని, వివిధ రకాల పంటల్లో తెగుళ్ల వ్యాప్తికి దోహదపడుతుందని అన్నారు. ఈ మొక్కలను గుర్తించి పూతకు రాకముందే పీకి కాల్చివేయాలని, పంట వరుసల మధ్యలో ట్రాక్టర్ టిల్లర్ సంవత్సరంలో మూడు నుంచి నాలుగు సార్లు దున్నేసి భూమిలో కలిపేయాలని సూచించారు. జై గో గ్రామ బైకోల రేట్ అనే పురుగులను వదిలి జీవ నియంత్రణ పద్ధతి ద్వారా కూడా నివారించవచ్చని తెలిపారు.

ప్రజాశక్తి-గన్నవరం : సాధారణంగా బహిరంగ మార్కెట్లో అధిక ధరల కంటే రైతుబజార్లో రెండు రూపాయి తక్కువకు కూరగాయలు ఉంటాయని వెళ్తుంటాం. అందుకు భిన్నంగా గన్నవరం రైతుబజార్లో పరిస్థితి దర్శనమి స్తోందని జనాలు చెబుతున్నారు. కొంతమంది అధిక ధరలకు విక్రయిస్తూ జనాలను దోపిడీ చేయడంపై మండిపడుతున్నారు. అధికారులు దాడులు చేసిన వీరి తీరులో మాత్రం మార్పు రావడంలేదని వాదన ఉంది.

పేరుకుపోయిన చెత్త

గన్నవరం రైతుబజార్లో

వ్యాపారుల ఇష్టారాజ్యం..?

- అధిక ధరలు వసూలు
- పట్టించుకోని అధికారులు

పేరులకే ధరల పట్టిక

బోర్డు ధర కంటే రెండు రూపాయలు అధికంగా వసూలు చేస్తున్నారని వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డిమాండ్ ఉన్న కూరగాయలు, నిత్యవసర సామగ్రి అయిన ఉల్లిపాయలు, కందిపప్పును అందినకాడికి ధర నిర్ణయించి మరీ ప్రజల నుంచి లాగేస్తున్నారు. పూర్తిస్థాయి ఎస్టేట్ అధికారి స్థానికంగా లేకపోవడం కంకిపాడు నుంచి ఇన్చార్జ్ వేయడంతో ఎప్పుడు వస్తారో, లేదో తెలియని దుస్థితి. షాపుల కేటాయింపుకు జరిగే లాటరీ పద్ధతిలో కూడా వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

పార్కింగ్ కు తప్పని ఇబ్బందులు

రైతు బజారులో నిర్మాణ సమయంలో సుమారు రూ. 16 లక్షలతో అంతర్గత రహదారి నిర్మాణంతో పాటు ఆవరణను చదును చేసి పార్కింగ్ సదుపాయం కల్పించాలి. అరకొర పనులతో తూతూ మంత్రంగా అప్పటి పాలకులు పనులు చేయడంతో ప్రస్తుతం వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కూరగాయలను మార్కెట్లోకి తరలించేందుకు దుకాణదారులు, రైతుల అవస్థలు వర్ణనాతీతం. వచ్చే వినియోగదారులు కూడా ఉన్న అంతర్గత రహదారిపైనే వాహనాలను నిలుపుదల చేయడంతో రైతు బజార్లోకి వెళ్లడం పద్మ వ్యూహాన్ని దాటినంత పనవుతుందని వాపోతున్నారు. రైతు బజార్ వ్యర్థాలను తరలించేందుకు ట్రాక్టర్ వచ్చేందుకు కూడా దారిలేని దుస్థితి.

రైతుబజార్‌లో మొత్తం 66 దుకాణాలుండగా అందులో 14 డ్వాక్రా మహిళలకు, మిగిలిన 52 దుకాణాలను స్వయం ఉపాధి, రైతులకు కేటాయించారు. దుకాణాల కేటాయింపు ప్రక్రియలో మాజీ ఎమ్మెల్యే వంశీ మోహన్ అనుచరుడికి నకిలీ పేర్లతో మూడు దుకాణాలు, ఈవోకు అనుకూలంగా ఉండే ఒకరిద్దరికి రెండు చొప్పున దుకాణాలు కేటాయించినట్లు ఆరోపణలు వినిపిస్తు న్నాయి. వారు నెలవారీ అద్దెగా ఒక్కో దుకాణానికి రూ. 10వేల వరకూ వసూలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారని విమర్శలు వస్తున్నాయి. అదేమని అడిగిన వారిపై దుకాణదారులు నిత్యం వినియోగ దారులపై ఎదురుదాడి చేయడం గమనార్హం.

ఉన్నతాధికారులు చొరవ చూపాలి

క్యారెట్ మార్కెట్ ధర రూ.48 ఉండగా తాము కడిగామని బోర్డు ధర కంటే అధికంగా రూ.55లకు విక్రయిస్తున్నారు. అన్నీ తెలిసినా ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడడంతో రైతుబజా ర్లో ఆడిందే ఆట పాడిందే పాలు అన్నట్లుందని ప్రజలు అన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవచూపి రైతుబజార్లో విని యోగదారులకు నాణ్యమైన సేవలకు కషి చేయాలని కోరారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎం.హరిబాబు

అన్నదాతల పట్ల వివక్ష విడనాడాలి

- కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు

ప్రజాశక్తి-ఉయ్యూరు : దేశానికి అన్నంపెట్టే అన్నదాతలపట్ల ప్రభుత్వం వివక్షత చూపుతోందని కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం. హరిబాబు ఆరోపించారు. స్థానిక కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ సూపర్సిక్స్ పథకంలో భాగంగా రాష్ట్రంలో చిన్న, సన్నకారు, కౌలు రైతులకు రూ. 20వేలు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఆర్థిక సాయం చేస్తామని హామీఇచ్చి ఇప్పటివరకు అమలుచేయక పోవడం దుర్మార్గమన్నారు. ఈపథకానికి రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు విధి విధానాల ప్రకటన చేయకపోవండ శోచనీయమన్నారు. సున్నా వడ్డీ పథకం గురించి మాట్లాడం లేదన్నారు. రైతులకు రూ.20వేల ఆర్థిక సా యం వెంటనే అందజేయాలన్నారు. కౌలు రైతులను అశ్రద్ధ చేసి వారి ఆగ్రహావేశాలకు గురికావద్దన్నారు. ఇప్పటి కైన పెట్టుబడి సాయం అందజేయకపోతే సెప్టెంబరు 9. 10 తేదీల్లో అన్ని మండల తహసీల్దార్ కార్యాలయాల వద్ద ఆందోళనకు సిద్ధమని హెచ్చరించారు. కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షుడు కోసూరి శివనాగేంద్ర, కార్యద ర్శి పంచకర్ల రంగారావు, శీలం నారాయణ, వాకా రామచంద్రరావు, మధు, బుల్లియ్య తదితరులు పాల్గొన్నారు.

గన్నవరం తహశీల్దార్ బదిలీ

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం తాహసిల్దార్ వెంకట శివయ్య ను సిఆర్‌డిఏ కు బదిలీ చేశారు. చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ అధికారి జయలక్ష్మి నుంచి ఈ మేరకు మంగళ వారం ఆదేశాలు వచ్చాయి. సిఆర్‌డిఏలో ల్యాండ్ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ ఉద్యోగాన్ని కొత్తగా ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో గన్నవరం తాహసిల్దార్ ను అక్కడకు డిప్యూటేషన్‌పై పంపుతూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-పెదపారుపూడి : పెదపా రుపూడి మండలంలో మధ్యాహ్నం భోజనం కార్మికులపై నాయకుల జోక్యం తగదని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఓ. గంగాధర్ అన్నారు మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సానుకూలంగా స్పందించి మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ప్రతినెల బిల్లులు, వేతనాలు చెల్లించాలని కోరారు. ఈ సందర్భంగా పెదపారుపూడి ఎంఈఓ శ్రీనివాసరావు కలిసి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పెదపారు పూడి మండల సిఐటియు కార్యదర్శి యు అనూష, సంఘం అధ్యక్ష కార్యదర్శులు రమణమ్మ, విజయ పాల్గొన్నారు.

జెండా దిమ్మె ధ్వంసంపై ఖండన

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ నియోజకవర్గంలో టిడిపి, జనసేన పార్టీ కూటమి ఐక్యతను కాపాడుతామని టిడిపి నాయకులు తెలిపారు. మంగళవారం స్థానిక ఏలూరురోడ్డులోని టిడిపి కార్యాలయంలోని ప్రజావేదికలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ పిన్నమనేని బాబ్జీ. రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి, కామేపల్లి తులసిబాబులు మాట్లాడారు. నాగవరప్పాడు సెంటర్లోని జనసేన జెండా దిమ్మ ధ్వంసానికి దారం నరసింహారావు చేసిన ప్రయత్నాన్ని ఖండిస్తుమన్నారు. నరసింహారావుపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా అధ్యక్షులు మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణరావు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. నాయకులు కంచర్ల సుధాకర్, పంద్రాజు సాంబయ్య, పట్టపు చిన్న పాల్గొన్నారు.

ప్రజలతో మాట్లాడుతున్న డిఎంహెచ్ఒ గీతాబాయి

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి : డిఎంహెచ్ఒ

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నం మండలం తాళ్లపాలెం పీహెచ్సీ పరిధిలోని బుద్రపోతుపాలెంలో జరుగుతున్న ఫీవర్ సర్వేను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి గీతాభాయి మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఫీవర్ సర్వే ప్రాముఖ్యతను గ్రామ ప్రజలకు తెలియజేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. దోమలు కుట్టకుండా దోమతెరలు వాడుకోవాలని దోమలు పెరగకుండా ఇంటి చుట్టుపక్కల ఉన్న కొబ్బరి బోండాలు, టీ కప్పులు, పగిలిపోయిన గాజు పెంకులు,పెంకులలో నీరు నిల్వ ఉంటే దోమలు వద్ధి చెంది ఆ దోమలు వచ్చి కుట్టడం ద్వారా చికెన్ గునియా, డెంగు మరియు మలేరియా వంటి వ్యాధులు వస్తాయని అన్నారు. ఈ సర్వేలో వైద్యాధికారి, సూపర్వైజర్ , ఆరోగ్య కార్యకర్త, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సిఐ ఈశ్వరరావుకు అభినందనలు

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి సీఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కే.ఈశ్వరరావును స్థానిక చల్లపల్లిలోని సీఐ కార్యాలయం పలువురు జనసేన, టిడిపి నేతలు మంగళవారం మర్యాదగా కలిసి అభినందనలు తెలిపారు. అభినందనలు తెలిపిన వారిలో జనసేన సీనియర్ నాయకులు అడపా రాంబాబు నేతత్వంలో గాజుల తాతారావు, వాసు, యన్నం చంద్రయ్య, యడ్లపల్లి లక్ష్మణరావు, అడపా రమేష్, గంగిశెట్టి బాబురాజేంద్ర, సోమిశెట్టి రాఘవేంద్ర, మడమల రంజితకుమార్ ఉన్నారు.

అర్హులందరికీ గృహాలు మంజూరు

- గృహ నిర్మాణ శాఖ మంత్రి పార్థసారథి

ప్రజాశక్తి-కంకిపాడు : రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదలందరికీ వచ్చే 2029 సంవత్సరం నాటికి ఇల్లు కట్టించి ఇవ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర గహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి పేర్కొన్నారు. మంగళవారం కంకిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలోని కంకిపాడు మండల హౌసింగ్ గోదాంను మంత్రివ తనిఖీ చేశారు. గోదాములో ఉన్న గహ నిర్మాణ సామాగ్రి నిల్వ రిజిస్టర్లు, పంపిణీ రసీదులు, తదితర రికార్డులు పరిశీలించారు. గోదాంకు ఎన్ని సిమెంట్ బస్తాలు వస్తున్నాయి, ఎన్ని టన్నుల స్టీల్ వస్తుంది, తలుపులు తదితర సామాగ్రి ఎంత మేరకు వస్తోంది.. ఎంతమందికి ఆ సామాగ్రిని పంపిణీ చేశారు తదితర వివరాలను మంత్రి హౌసింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో గహ నిర్మాణం కోసం నిర్ణీత కాలవ్యవధి ప్రకారం లక్ష్యాలను నిర్దేశించామన్నారు. ఆ ప్రకారం ఈ సంవత్సరం 1.25 లక్షల గహాల నిర్మాణం పూర్తి చేయాలని, వచ్చే ఆగస్టు మాసాంతంలోగా 7 లక్షల గహాలను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇదివరకే మంజులైన ఇల్లులను పూర్తి చేసేందుకు అన్ని విధాల కషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి మెయిదిన్ దివాన్, మేనేజింగ్ డైరెక్టర్ పి రాజాబాబు, ఇంచార్జ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, పెనమలూరు శాసనసభ్యులు బోడే ప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుదిమల్ల రవీంద్ర, అనుమోలు ప్రభాకర్ రావు పాల్గొన్నారు.

మంత్రికి వివరాలు తెలియజేస్తున్న అధికారులు

వరద బాధితులకు విరాళాలు సేకరణ

ప్రజాశక్తి-బంటుమిల్లి : కేరళ రాష్ట్రంలోని వాయ్‌నాడ్ వరద బాధితుల సహాయార్థం కత్తివెన్ను మండల సెంటర్లో మంగళవారం రైతు సంఘం ఆధ్వర్యంలో రూ.6,175 విరాళాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కృష్ణా జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు, బంటుమిల్లి మండల రైతు సంఘం కార్యదర్శి లంకదాసుల అజయ్ ఘోష్ ,వనమాడి శేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ మొత్తాన్ని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కమిటీ ద్వారా సంబంధిత కేరళ బాధితులకు పంపుతామని నాయకులు తెలిపారు.

అనుమతి లేని లేఅవుట్లు కొనగోలు చేయొద్దు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్నం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (ముడా)పరిధిలోని అనేక ప్రాంతాల్లో కృష్ణా , ఏలూరు జిల్లాల పరిధిలో అనగా మచిలీపట్నం, పెడన, గూడూరు, కైకలూరు, కలిదిండి కొంతమంది ముడా అనుమతి లేకుండా లే అవుట్ లలో ప్లాట్ల్ వేశారని కాబట్టి ప్రజలు ఎవరు అటువంటి లే అవుట్ లలో ప్లాట్ లు కొనుగోలు చేయవ ద్దని ముడా వైస్ చైర్మన్ ఎం.వెంకట రమణ ఓ ప్రకటనలో తెలిపారు. ఇటువంటి లే అవుట్ లలో అమ్మకము. కొనుగోలుకు వీలు లేకుండా రిజిస్ట్రేషన్ వేయబడవని, ఎటువంటి భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేయబడ వన్నారు. మౌలిక వసతులు కలిపించబడవన్నారు. ఇటువంటి అనధికారంగా లేఔట్ వేసి అమ్మకాలు చేస్తున్న స్థల యజమానుల లేదా డెవలపర్ల పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పారిశుధ్య లోపం వల్లే విష జ్వరాలు

పాదయాత్రలో సిపిఎం నాయకుల బృందం

ప్రజాశక్తి - ఎ.కొండూరు : గ్రామాలతో పాటు ముఖ్యంగా గిరిజన తండాల్లో పారిశుధ్య లోపం వల్లే ప్రజలను విష జ్వరాలు పట్టిపీడిస్తున్నాయని సిపిఎం కార్యవర్గ సభ్యులు కోట కళ్యాణ్ బృందం ఆరోపించింది. సిపిఎం ఆధ్వర్యంలో మండలంలో మూడో రోజు పాదయాత్ర కొండూరు తండా కుమ్మరి కుంట రేపూడి తండాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు తండాల్లో నెలకొన్న ముఖ్యమైన సమస్యలలో ఒకటైన పారిశుధ్య లోపాన్ని గుర్తించినట్లు తెలిపారు. ప్రజలు మలేరియా, డెంగ్యూ టైఫాయిడ్ లాంటి ప్రమాదకరమైన వ్యాధుల బారిన పడి వేలకు వేలు ఖర్చు పెట్టుకుంటున్నారని విష జ్వరాలు బారిన పడుతున్న ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి వేలకు వేలు ఖర్చు పెట్టుకుంటూ ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన గ్రామాల్లో పారిశుధ్య పనులను చేపట్టాలని ముఖ్యంగా ప్రతి వీధిలోను ఫాగింగ్ చేసి దోమలను నివారించాలని సూచించారు. కిడ్నీ వ్యాధితో బాధలు పడుతున్న వారిని దృష్టిలో ఉంచుకొని కృష్ణా జలాలను అంతరాయం లేకుండా ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని సూచించారు. తండాల్లో నానాటికీ కిడ్నీ వ్యాధిగ్రస్తుల సంఖ్య పెరుగుతుందని ప్రభుత్వం కిడ్నీ వ్యాధులు అరికట్టడానికి తగిన చర్యలను వెంటనే తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో కిడ్నీ వ్యాధిగ్రస్తుల కొరకు ఏర్పాటు చేసిన ట్యాంకర్లను ప్రతిరోజు కృష్ణా జలాలతో నింపటం లేదని వీరు ఆరోపించారు. ఎ.కొండూరు మండలంలో కిడ్నీ మరణాలు నిత్య కృత్యంగా మారాయని ప్రభుత్వం కిడ్నీ మరణాలను అరికట్టాలని అన్నారు. పాదయాత్ర అనంతరం సిపిఎం బృందం ఎ.కొండూరు సచివాలయంలో తమ దృష్టికి వచ్చిన సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సచివాలయ సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఎ.కొండూరు, విస్సన్నపేట మండలాల కార్యదర్శులు జెట్టి వెంకటేశ్వరరావు బి.నాగరాజు, మండల్ నాయకులు పి.ఆనందరావు, బి.వెంకటేశ్వరరావు, బిచ్చు, బాలు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బందికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

పారిశుధ్యం నిర్వహణపై కమిషనర్ ఆగ్రహం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ కమిషనర్ రమ్య కీర్తన స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఇబ్రహీంపట్నం చేపల మార్కెట్ సమీపంలో మురుగునీటి నిల్వ, చెత్త పేరుకు పోవడంపై సిబ్బందిపై అసహనం వ్యక్తం చేశారు. పారిశుధ్య సిబ్బందిని తీసుకువచ్చి ఉన్న పళంగా చెత్త తీసివేసి శుభ్రం చేయాలంటూ ఆదేశించారు. నూతన కమిషనర్ రమ్య కీర్తన స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబరచడంపై స్థానికులు హర్షం వ్యక్తంచేశారు.

మాటు వేశారు.. దొంగలను పట్టారు

ప్రజాశక్తి - వీరులపాడు : మండలంలోని జగన్నాథపురంలో సాయి సాయినాథపు సమీపంలోని మొక్కజొన్న పంటలు గత కొద్దిరోజులుగా మొక్కజొన్న కంకులు దొంగతనానికి గురవుతున్నాయి. అది గమనించిన రైతులు పంట పొలాల సమీపంలోని మాటు వేసి మొక్కజొన్న కంకుల దొంగల్ని పట్టుకోవాలి ప్రయత్నం చేశారు. ముగ్గురు వ్యక్తులు ఆటో తీసుకొని మొక్కజొన్న పంట పొలాల్లోకి ముగ్గురు వ్యక్తులు చొరబడి కంకులు సేకరించారు. అది గమనించిన రైతులు పాకాల పాటి నాగేశ్వరరావు అనే రైతు పంట పొలంలో ముగ్గురు వ్యక్తుల్ని పట్టుకొని వీర్లపాడు పోలీ సులకు రైతులు అప్పజెప్పారు. నందిగామ మండలం డివిఆర్.కాలనీకి చెందిన వారుగా పోలీసులు గుర్తించారు. రైతుల ఫిర్యాదుతో కేసు నమోదు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పిచ్చిరెడ్డి మృతికి సంతాపం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : టిడిపి సీనియర్ నాయకులు పిడపర్తి పిచ్చిరెడ్డి ఆకస్మిక మృతి తీరనిలోటని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. మంగళవారం స్థానిక గ్రామ, మండల పార్టీ నేతలతో కలిసి పిచ్చిరెడ్డి స్వగృహంలో చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. రెడ్డిగూడెం మండలం నరుకుళ్ళపాడు పంచాయతీ ఓబులాపురం గ్రామానికి చెందిన పిచ్చిరెడ్డి ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. ఆయన పవిత్రాత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక వివిఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గెస్ట్ లెక్చరర్స్‌గా పని చేసేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.సరళ కుమారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జువాలజీ, షార్ట్ హ్యాండ్ టైప్ రైటింగ్ పోస్టులకు అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 21వ తేదీలోగా కళాశాలలో రెండు సెట్లు దరఖాస్తులను అందజేయాలన్నారు. ఈనెల 22వ తేదీన ప్రభుత్వ జూనియర్ కళాశాల, పాయకాపురం, రాధానగర్, విజయవాడ మందు జరిగే ఇంటర్వ్యూలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని వివరాల కోసం 9966553949 నంబర్ను సంప్రదించాలని కోరారు..

నిత్యావసరాల పంపిణీ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : క్వారీల్లో పనిచేస్తున్న ఒడిస్సా కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. అజిత్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారికి అండగా కేతనకొండ గ్రేస్ మినిస్ట్రీస్ పాస్టర్ మొగులూరి ఎలీషా వారి కుటుంబానికి అవసరమైన బియ్యం నిత్యావసర సరుకులు కూరగాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మహేష్, విఠల్‌రావు, దొనబండ క్వారీ కార్మికులు విజయ్ ఇసాక్ దుర్గ, పాస్టర్స్ పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు టీకాలు

ప్రజాశక్తి - తిరువూరు : పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మంగళ వారం తిరువూరు మండలం, మల్లెల గ్రామంలో పశువులకు టీకాలు వేశారు. డాక్టర్ టి.శ్వేత 200 పశు వులకు గాలికుంటు టీకాలు వేశారు. బుధవారం కూడా మిగిలిన పశువులకు వేయనున్నట్లు ఆమె చెప్పారు. వర్షా కాలంలో పశువులకు గాలికుంటు వ్యాధులు వస్తాయని, దీనివల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విఎల్ఒ ఎం.గోపాలకృష్ణ, సిబ్బంది నాగేంద్ర, జయసాగర్, వెంకటేశ్వరరావు, సందీప్, రైతులు పాల్గొన్నారు.

నిందితులను శిక్షించాలి : ఐద్వా

ప్రజాశక్తి - విస్సన్నపేట : మండలం వేమిరెడ్డిపల్లి గ్రామ శివారు నూతిపాడు గ్రామానికి చెందిన బాలికపై జరిగిన అత్యాచారాన్ని ఐద్వా మండల అధ్యక్షులు కార్యదర్శులు వినుకొండ రంగరాణి, కార్యదర్శి కరెడ్ల ధనలక్ష్మి తీవ్రంగా ఖండించారు. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఎన్నో ఘటనలు జరుగుతున్నప్పటికీ సరైన చర్యలు తీసుకోవడంలో లోపం వల్ల అత్యాచారాలు పెరిగిపోతున్నాయని అన్నారు. **ఇబ్రహీంపట్నం:** కోల్‌కత్తాలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదువుతున్న వైద్య విద్యార్థినిపై, చదువుతున్న కాలేజీలోనే విధులు నిర్వహిస్తున్న సమయంలో సభ్య సమాజం తలదించుకునేలా సామూహిక అత్యాచారం, హత్య చేయడాన్ని తీవ్రంగా నిరసిస్తూ ఎన్‌టిటిపిఎస్ మహిళా ఉద్యోగుల ఆధ్వర్యంలో ఎన్‌టిటిపిఎస్ ఎకౌంట్స్ కార్యాలయం నుండి ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ వరకు మంగళవారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. **వన్‌టౌన్ :** దేశ వ్యాపితంగా మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు అడ్డుకట్ట వేసే దిశగా ప్రభుత్వాలు కఠిన చర్యలు చేపట్టాలని ఎస్‌కెపివివి హిందూ హైస్కూల్ విద్యాసంస్థల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి. నారాయణరావు అన్నారు. కెబిఎన్ కళాశాల ఉమెన్ స్టడీ సెంటర్ ఆధ్వర్యంలో కలకత్తా వైద్య విద్యార్థినిపై జరిగిన అఘాయిత్యానికి నిరసనగా కొవ్వొత్తుల ప్రదర్శనను మంగళవారం సాయంత్రం నిర్వహించారు.

పని సర్దుబాటుపై చర్యలు

ప్రజాశక్తి - గంపలగూడెం : గంపలగూడెం మండలం సర్‌ప్లస్ (అదనంగా ఉన్న) ఉపాధ్యాయుల పని సర్దుబాటు కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి డివిడిఎల్ నరసింహారావు మంగళవారం పూర్తి చేశారు. ఆయన తన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ మండలంలో 20 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీలు ఉండగా, 15 మంది సర్ ప్లస్ ఉపాధ్యాయులతో సర్దుబాటు చేశామన్నారు. మరో ఐదింటిని తదుపరి అవకాశం వచ్చినప్పుడు ఏర్పాటు చేస్తామని నరసింహారావు వివరించారు.

స్కూల్ బస్సుకు తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి - విస్సన్నపేట : విస్సన్నపేట స్థానిక సత్తుపల్లి రోడ్‌లో పాత పోలీస్ స్టేషన్ ఎదురుగా వికాస్ టెక్నో స్కూల్ బస్సుకు తప్పిన ప్రమాదం. బస్సు ముందు భాగంలో చక్రం రాడ్డు విరిగి పక్కనే ఉన్న ఉల్లిపాయల దుకాణం దగ్గరకు బస్సు దూసుకెళ్లింది. ప్రమాదానికి గురైన బస్సు తుమ్మగూడెం నుండి విస్సన్నపేట వస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని ప్రమాదంలో బస్సులో ఉన్న పిల్లలకు ఎటువంటి ప్రమాదం జరగకపోవటం వల్ల తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. బస్సులో రేషన్ బియ్యం కట్టలు ఉండటం వల్ల రేషన్ బియ్యం రవాణా చేస్తున్నారని స్థానికులు ఆరోపించారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు అక్కడికి చేరుకొని బియ్యం నాణ్యత పరీక్షకు పంపించారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

జగ్గయ్యపేట : మండలంలోని గండ్రాయి, మల్కాపురం గ్రామాల్లో మంగళవారం జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో భూసార పరీక్షలను అనుసరించి ఎరువులు వాడకం, ప్రకృతి వ్యవసాయంలో మెలకువలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ డిఆర్‌సి డి.డి.ఎ మాధవి లత మాట్లాడుతూ భూమిలో కేంద్రీయ కార్బన్ పెంచడం ద్వారా మొక్క పోషకాలను గ్రహిస్తుందని తద్వారా సూక్ష్మ పోషక లోపాలు సవరించవచ్చని తెలిపారు. ఎరువుల వాడకంలో పాటించవలసిన మెలకువలు, కాంప్లెక్స్ ఎరువుల వాడకం తగ్గించి యూరియా, పోటాష్ ఎరువులను తపాలుగా వాడటం వలన ఖర్చు తగ్గించుకోవచ్చని సూచించారు. ఎరువుల వాడటం వల్ల పంట రోగ నిరోధక శక్తి పెరుగుతుందని తద్వారా దిగుబడి పొందవచ్చని తెలిపారు. వరి పంటలో ప్రతి రెండు మీటర్లకు 20 కాలిబాటలు తీయటం వల్ల గాలి, వెలుతురు కలిగి దోమ ఉధృతి తగ్గించవచ్చని తెలిపారు.

విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు అవసరం: డాక్టర్ స్వప్నలత

ప్రజాశక్తి - నందిగామ : బావి తరాలకు స్ఫూర్తి నింపటానికి విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు ఎంతో అవసరమని డాక్టర్ స్వప్నలత పేర్కొన్నారు. మంగళవారం నందిగామ రైతు పేట నారాయణ స్కూల్‌లో విద్యార్థులకు క్యాబినెట్ ఇన్వెస్టిఫూర్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా డాక్టర్ స్వర్ణలత పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు ఎంతో అవసరమని తెలిపారు. విజయం సాధించడానికి అవసరమైన మెళకువలు వివరించి చైతన్య పరిచారు. నాయకత్వ లక్షణాలు పెంపొందించుకుని సంఘంలో పేరు ప్రతిష్టలు పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజిఎం హరీష్, ప్రిన్సిపాల్ కుమారస్వామి, ఆర్ ఐ పవన్, కోఆర్డినేటర్స్ శివరామకృష్ణ, రోజా రాణి, హెప్సిబా, అకడమిక్ డీన్ పార్థు,వైస్ ప్రిన్సిపాల్ మీ రాకుమారి, హరిక తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

దోమల నివారణా దినోత్సవ ర్యాలీలు

ప్రజాశక్తి - అజిత్ సింగ్ నగర్ : ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా రామ వరప్పాడు గ్రామ పంచాయతీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నిరంజన్ మాట్లాడుతూ సీజన్లో దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మురికి నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ప్రతి శుక్రవారం డ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించాలని సీజనల్ జ్వరాలు రాకుండా చూసుకోవాలని సూచించారు. ఈ సీజన్లో ఎవరికైనా జ్వరం వస్తే వెంటనే డాక్టర్లను సంప్రదించాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిహెచ్ఓ సూపర్‌వైజర్ సాంబశివరావు ఎఎన్ఎమ్స్ హెల్త్ అసిస్టెంట్ కొండపల్లి శ్రీనివాసరావు ఆశా వర్కర్లు తదితర సిబ్బంది పాల్గొన్నారు. **రెడ్డిగూడెం :** 'ప్రపంచ దోమల నివారణ దినోత్సవ' ర్యాలీ రెడ్డిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సందేశ్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి రెడ్డిగూడెం బస్టాండ్ కూడలి వరకు ఈ ర్యాలీ జరిగింది. అన్నరావుపేటలో డాక్టర్ మణిబాబు ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది. 'దోమరహిత సమాజం - ఆరోగ్యానికి సోపానం' అనే నినాదంతో రెడ్డిగూడెం మండలంలోని అన్ని 'హెల్త్ అండ్ వెల్నెస్' సెంటర్‌లలో ఎంఎల్ హెచ్ పిలు, ఆడ, మగ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశలు, స్కూల్ విద్యార్థులు, పాల్గొన్నారు. రెడ్డిగూడెంలో శ్యాంసుందరరావు, ఎఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్ సురేష్, గీతాంజలి స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. **తిరువూరు :** తిరువూరు మండలం చౌటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాల్లో ఆరోగ్య, ఆశా కార్యకర్తలు, మంగళవారం ప్రపంచ దోమల దినోత్సవ ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల విద్యార్థులకు దోమల ప్రమాదాన్ని వివరించారు. దోమల బారిన పడకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని డెంగీ, మలేరియా, విషజ్వరాలు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని డాక్టర్ కె.పూజిత, సూపర్ వైజర్ పి.మధుసూద నరెడ్డి, చందారాణి, దీవెనమ్మ అన్ని సచివాలయంల ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

గుర్తు తెలియని వృద్ధుడు మృతి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : వన్‌టౌన్ బ్రాహ్మణ వీధిలో ఓ గుర్తు తెలియని వృద్ధుడు మృతిచెందాడు. ఈ ఘటన మంగళవారం బ్రాహ్మణ వీధి బుద్ధ వారి గుడి వద్ద చోటు చేసుకుంది. దేవస్థానం బ్రాహ్మణులు, స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న 52వ డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి)కి వృద్ధుని మృతదేహాన్ని కార్పొరేటర్ మహాప్రస్థానం వాహనంలో తరలించారు.

ఎంపియుపి స్కూల్ తనిఖీ

ప్రజాశక్తి - గంపలగూడెం : పాఠశాల విద్యార్థినీ-విద్యార్థుల సామర్థ్యాన్ని బట్టి మరో రెండు అదనపు తరగతి గదులు అవసరమైనందున పాఠశాల ఉన్నత విద్యా శాఖకు అర్జీ పెట్టండని విద్యాశాఖ(ఏపీసీ) అసిస్టెంట్ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ ఉమామహేశ్వరరావు తెలిపారు.మంగళవారం సాయంత్రం గంపలగూడెం మండలం లింగాల ఎంపీ యూపి పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థుల సంఖ్యను పరిశీలించి, పాఠశాల భవన సామర్థ్యాన్ని చూశారు. మరో గది అవసరమని ఉన్నత అధికారులకు అర్జీ చేయాలని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి చెప్పారు.

దోమల నివారణపై అవగాహనా ర్యాలీలు

గన్నవరంలో దోమల నివారణపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి ఉయ్యూరు : దోమకాటుతో పలు ప్రాణాంతక వ్యాధులు ప్రభలుతున్న పరిస్థితుల్లో పరిసరాల పరిశుభ్రతతో పాటు దోమకాటుకు గురికాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ఏజీఅండ్స్ ఎస్ కళాశాల విద్యార్థులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రపంచ దోమల దినోత్సవం పురస్కరించుకుని కళాశాల జంతుశాస్త్ర విభాగం, ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో మంగళవారం పుల్లేటికట్ల, స్లమ్ ఏరియాల్లో పర్యటించి దోమల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు, దోమకాటుతో ప్రభలే వ్యాధులపై అవగాహన కల్పించారు. ఆడదోమల వల్ల మలేరియా వ్యాపిస్తుందని సర్ రోనాల్డ్ రాస్ కనుగొన్న సందర్భాన్ని పు రస్కరించుకుని ఆగస్టు 20వ తేదీని ప్రపంచ దోమల దినోత్సవంగా నిర్వహిస్తారని కళాశాల ప్రిన్సిపాల్ శివనాథ్ వివరించారు. ప్రపంచంలో 3వేల రకాల దోమలు ఉన్నాయని వాటిలో మూడు రకాల దోమలు మాత్రమే తీవ్రమైన వ్యాధులకు కారణంగా ఉన్నాయన్నారు. దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడాలని, సహజ సిద్ధమైన పద్దతులు పాటి ంచడం ద్వారా దోమల బారిన పడకుండా ఉండవచ్చని విద్యార్థులు కరపత్రాలు పంపి ణీచేసి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా నిర్వహించిన ర్యాలీని కళాశాల ప్రత్యేక అధికారి సత్యనా రాయణ, ప్రిన్సిపాల్ శివనాథ్ ప్రారంభించారు. జంతుశాస్త్ర విభాగ అద్యాపకులు, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** దోమల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా మలేరియా అధికారి బి. రామారావు తెలిపారు. మంగళవారం గన్నవరం మండలం ముస్తాబాద్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి శ్రీహర్ష ఆధ్వర్యంలో ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, విద్యార్థులు కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నుండి మనల్ని మనం రక్షించుకోవాలని చెప్పారు. ప్రతి ఒక్కరూ దోమల సంతానోత్పత్తి చేసే ప్రదేశాలను సమూలంగా నిర్మూలన చేయాలన్నారు. అందుకు ప్రతి శుక్రవారం తప్పనిసరిగా డ్రై డే పాటించాలని పేర్కొన్నారు. "దోమల సంతానోత్పత్తి చేసే (లార్వా) ప్రదేశాలను సమూలంగా నిర్మూలించండి.. ఆరోగ్యవంతమైన సమాజానికి శ్రీకారం చుట్టండి" పని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా పంచాయతీ కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి రోగులకు మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి శ్రీహర్ష, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ వర్కర్లు, ముస్తాబాద్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని వైద్య ఆరోగ్య శాఖ సబ్ యూనిట్ అధికారి సువర్ణరాజు కోరారు. పురిటిగడ్డ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో చల్లపల్లి గురుకుల కళాశాలలో ప్రపంచ దోమల దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సువర్ణరాజు దోమల ద్వారా వ్యాపించే మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా, కాలా హజార్, మెదడువాపు మొదలగు వ్యాధుల నివారణ గురించి మిమిక్రీ ద్వారా వివరించారు. పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా దోమలతో కలిగే వ్యాధులు, నివారణ చర్యలు వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పైడిపాముల ప్రమీలారాణి, ఎంపీహెచ్ఎస్ కమలాకరరావు, రాజబాబు, నాగలక్ష్మి, సునీత, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

ఆయాలకు జీతాలు చెల్లించాలని వినతి

కంకిపాడు : పెనమలూరు మండలంలో పాఠశాలల్లో పనిచేస్తున్న ఆయాలకు ఐదు నెలల నుంచి జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారికి వెంటనే జీతాలు చెల్లించాలని సిపిఎం ఆధ్వర్యంలో ఎంఇఒకు వినతిపత్రాన్ని మంగళవారం అందించారు. జీతాలు రాకపోవడంతో కుటుంబపోషణకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నాయకులు తెలిపారు. ఈకార్యక్రమంలో వి.త్రిమూర్తులు, బాబీ, షేక్ మస్తాన్ వలీ, వి. సుజాత, వి. గీతా, బి. లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** పాఠశాలల్లో పనిచేసే ఆయాలకు జీతాలు చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్‌సిపి రెడ్డి డిమాండ్ చేశారు. గుడివాడ సుందరయ్య భవనంలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలలో గెలిచిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జీతాలు లేక వారు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం తక్షణం వాళ్ళ జీతాల్ని వాళ్ళకి వెంటనే ఇవ్వాలని కోరారు.

వోల్టేజ్ సమస్య పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-మొవ్వ : మొవ్వ జేజే నగర్ దళిత కాలనీ వాసులు సంవత్సర కాలంగాలో వోల్టేజ్ సమస్యతో ఇబ్బంది పడుతు న్నారని, ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ సోమవారం మీకోసం కార్యక్రమంలో తహసీల్దార్ కు కాలనీవాసులు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ వోల్టేజ్ సమస్య వల్ల ఇంట్లో లైట్లు, ఫ్యానులు, రిఫ్రిజిరేటర్లు సరిగా పనిచేయడంలేదన్నారు. రాత్రి సమయంలో లైట్లు సరిగా వెలగలేకపోవడం వలన విద్యార్థులు చదువుకోడానికి, నిద్రపోవడానికి చాలా ఇబ్బంది పడుతు న్నారన్నారు. ఈ కార్యక్రమంలో శీలం కోటయ్య, శీలం బాబురావు, శీలం రామయ్య, మొవ్వ రాంబాబు, జువ్వనపూడి నాగరాజు, సిపిఎం నాయకులు శీలం నారాయణరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

యోగాపై అవగాహన

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ రాజనాల అంకారావు అధ్యక్షతన కళాశాల పూర్వ విద్యార్థుల కమిటీ విభాగాధిపతి డాక్టర్ ఏ వీరకుమారి ఆధ్వర్యంలో సహజ యోగ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సహజ యోగ ట్రస్ట్ మచిలీపట్నం సభ్యులు పాల్గొని యోగ పై అవగాహన కల్పించారు. కళాశాల పూర్వ విద్యార్థి జయలక్ష్మి సహాయ సహకారాలతో ప్రభుత్వ ఉన్నత పాఠశాల జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాల విద్యార్థు లు 400 మందికి సహజ యోగ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సహజ యోగ ట్రస్ట్ సభ్యులు రామ్మోహన్ రావు, దుర్గ, విజయలక్ష్మి, అధ్యాపకులు పాల్గొన్నారు.

టిడ్కో కాలనీలో చెత్త తొలగించాలి

చెత్తను చూపిస్తున్న కాలనీ వాసులు

ప్రజాశక్తి - గుడివాడ : టిడ్కో కాలనీలో 10 రోజుల నుండి పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించాలని లేని పక్షంలో ధర్నా చేస్తామని టిడ్కో కాలనీ అభివద్ధి కమిటీ కార్యదర్శి బసవ అరుణ హెచ్చరించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ చెత్త పేరుకు పోవడం వల్ల కలరా, టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ, జబ్బులు తీవ్రమౌతు న్నాయని, కాలనీ అందరికీ జ్వరాలు ఉదతమౌతున్నాయని దీనికి మునిసిపల్ అధికారులే బాధ్యత వహించాలని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు నూరున్నీసా, శివారాంప్రసాద్, కమిటీ సభ్యులు హైమవతి, నాగాంజనేయులు, పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

రహదారి పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

రహదారి పనులు ప్రారంభం

ప్రజాశక్తి-అవనిగడ్డ : మండల పరిధిలోని పాత ఎడ్ల లంక దివి గ్రామానికి కష్ణానది మీదుగా నూతన మార్గాన్ని ఏర్పాటు చేసే పనులను మంగళవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ మంగళవారం అధికారులు ఈ పనులు చేపట్టారు. ఇటీవల వరదల సమయంలో రేవు బాట కొట్టుకు పోవడంతో సమస్యను బుద్ధ ప్రసాద్ పరిశీలించారు వరద తగ్గుముఖం పట్టడంతో రేవు బాట పునరుద్ధరణ సమస్యను గ్రామ సర్పంచ్ పాలెపు సామ్రాజ్యం ఎమ్మెల్యే దష్టికి తీసుకువెళ్లారు. దీనితో ఎమ్మెల్యే ఆదేశాలతో అధికారులు ఎడ్ల లంక గ్రామస్తులకు కష్ణానది పాయి దాటేందుకు అను వుగా పనులు చేపట్టారు. ఈ పనులను డ్రైనేజీ ఇంచార్జ్ డిఈఈ పులిగడ్డ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పనులు ప్రారంభించగా సర్పంచ్ పాలెపు సామ్రాజ్యం, జనసేన మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు, పాలపు వెంకటేశ్వరరావు, నలిగిలి బాబురావు పర్యవేక్షించారు.

పలు కళాశాలల ప్రిన్సిపల్స్‌కు అవార్డులు ప్రదానం

అవార్డు అందుకుంటున్న వివి ఇన్స్టిట్యూట్ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మణరావు

అవార్డు అందుకుంటున్న శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణకుమార్

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక వివి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ లక్ష్మణ్‌రావుకు జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యా లయం కాకినాడ వారు ప్రశంసా పురస్కారం (అప్రిసియేషన్అవార్డును) ప్రకటించారు. 14 సంవత్సరాలుగా గుడ్లవల్లేరు ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ గా సేవలందిస్తున్న డాక్టర్ ఏ లక్ష్మణ్ రావు కు ఈ అవార్డు వరించింది. ఈ సందర్భంగా డాక్టర్ ఏ లక్ష్మణరావుకు కళాశాల యాజమాన్య సభ్యులు చైర్మన్ డాక్టర్ నాగేశ్వరరావు వల్లూరుపల్లి సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ వి.సత్యనారాయణ కో సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ వి.రామకృష్ణ, అధ్యాపకులు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే స్థానిక శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీకు జె.ఎన్.టి.యు.కె. నుండి బెస్ట్ పెర్ఫార్మింగ్ ఇనిస్టిట్యూట్ పురస్కారం లభించింది. జెఎన్‌టియుకె. పరిధిలో ఇంజనీరింగ్ విద్యనందిస్తున్న వివిధ ఇంజనీరింగ్ కళాశాలలో ఎస్ఆర్‌జిఈసికు ఈ అవార్డు దక్కినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్ తెలిపారు. అవార్డు స్వీకరించిన డాక్టర్ బుర్రా కరుణ కుమార్‌కు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి. కోదండ రామారావు, డాక్టర్ ఎం. ఆర్. సి. హెచ్. శాస్త్రి, యాజమాన్య సలహాదారులు డాక్టర్ పి. రవీంద్ర బాబు, డైరెక్టర్స్ డాక్టర్ జి. వి. ఎస్. ఎన్. ఆర్. వి. ప్రసాద్ శుభాకాంక్షలు తెలియజేశారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు :** తమ కళాశాలకు మూడు బహూమతులు రావడం శుభపరిణామని ఉషారామ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ సుంకర రాంబ్రహ్మం అన్నారు. మంగళ వారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జవహర్లాల్ నెహ్రూ టెక్నికల్ యూనివర్సిటీ (జెఎన్‌టియు) కాకినాడలో మంగళవారం జరిగిన 17వ ఫార్మేషన్ డే సందర్భంగా అవార్డుల ప్రదానోత్సవంలో తమ కళాశాల ఉత్తమ ప్రదర్శన ఇనిస్టిట్యూట్‌గా నిలిచిందన్నారు. అలాగే ప్రిన్సిపాల్ ఏప్రిసియేషన్ అవార్డులో ఉషా రామ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి వి కె ఎస్ వి ప్రసాద్ కు అవార్డు రావడం, టీచర్స్ ఎప్రిషియేషన్ అవార్డులో బాగంగా కెమిస్ట్రీ విభాగానికి చెందిన డాక్టర్ బి ఎన్ శ్రీనివాస్ కు అవార్డు రావడంతో మొత్తం మూడు అవార్డులను సొంతం చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు.

రాజీవ్‌గాంధీకి ఘన నివాళి

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని కృష్ణాజిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పట్టాభి భవనంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం నగర కాంగ్రెస్ అధ్యక్షులు అబ్దుల్ మతీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొఢమంచలి చంద్రశేఖర్, జిల్లా సహాయ కార్యదర్శి సయ్యద్ నూరుద్దీన్ ,సేవాదళ్ నాయకులు చిలికోటి ప్రసాద్, రెహమతున్నీసా పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు :** తాడిగడప పట్టణం పప్పుల మిల్లు సెంటర్‌లో రాజీవ్‌గాంధీ జయంతిని మహమ్మద్ ముస్తాక్ మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. పెనమలూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెలిసెల సుబ్రహ్మణ్యం, రాష్ట్ర ఎస్టీసెల్ ఉపాధ్యక్షులు భుజంగ నాయక్, మహమ్మద్ ముస్తాక్, మహమ్మద్ రఫీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆరికట్టల సురేష్, ఈదర రాజశేఖర్ వర్మ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** స్థానిక రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పంచాయతీ బోర్డు సభ్యులు మీర్ రిజ్వాన్ ఆధ్వర్యంలో ఘనంగా మంగళవారం నిర్వహించారు.మాజీ ఎంపీటీసీ సభ్యులు జగ్గారపు బాబురావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొండేటి భాస్కరరావు, రిటైర్డ్ ఈఓఆర్డి దాసి సీతారామరాజు, బుద్ధిష్ట్ చోడవరపు ఆదినారాయణ, మైనారిటీ నాయకులు మహమ్మద్ అన్సారి, మాజీ లైన్స్ క్లబ్ అధ్యక్షులు మోపిదేవి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఆయ్ చిత్ర బృందం సందడి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయవాడ నగరంలో ఆయ్ చిత్ర బృందం సందడి చేసింది. ఈ చిత్రం విడుదలైన అన్ని చోట్ల పాజిటివ్ టాక్‌తో బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ సృష్టిస్తోందనీ చిత్ర కథానాయకుడు నార్నే నితిన్ తెలిపారు. ఈ నేపథ్యంలో ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాల్లో సక్సెస్ టూర్ నిర్వహిస్తున్నామని చెప్పారు. విజయవాడ పిన్నమనేని పాలి క్లినిక్ రోడ్‌లోని ఎస్ఎస్ఎస్ పాక ఇడ్లీ హోటల్లో టిఫిన్ చేసిన ఆయ్ చిత్ర హీరో నార్నే నితిన్, హీరోయిన్ నయన్ సారిక కాసేపు మీడియాతో ముచ్చటించారు. చిత్రం విజయోత్స వాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా హీరో నార్నే నితిన్ మాట్లాడుతూ ఆయ్ చిత్రానికి తెలుగు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభిస్తుందనీ హర్షం వ్యక్తం చేశారు. అనంతరం చిత్ర హీరోయిన్ నయన్ సారిక మాట్లాడుతూ చిత్రంలో తాను తెలుగింటి అమ్మాయిలా కనిపించాననీ తెలిపారు.

కండ్లకలకకు ముందు జాగ్రత్తలు అవసరం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : కండ్లకలక అప్పట్ల అవగాహన పెంచుకొని ముందస్తు జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందని ఎల్వీపీఈఐ నేత్ర వైద్యులు డాక్టర్ అనాహిత కాటే సూచించారు. ఈ మేరకు మంగళ వారం విజయ వాడలోని ఎల్‌వి ప్రసాద్ ఐ ఇనిస్టి ట్యూట్ కోడే వెంకటాద్రి చౌదరి క్యాంపస్ లో జరిగిన వైద్య సదస్సులో నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ అనాహిత కాటే వివరాలు తెలిపారు.

కండ్ల కలక సంభవిం చేందుకు వైరస్‌లు, బ్యాక్టీరి యా అలర్జీలు అనేవి ప్రధాన కారణం అని, కండ్ల కలకను సాధా రణంగా 'పింక్ ఐ' (గులాబీ కన్ను) అని పిలుస్తారన్నారు. కండ్లకలక వాపు లేదా ఇన్ఫెక్షన్, కనురెప్పను లైన్ చేస్తుంది. కనుగుడ్డు తెల్లని భాగాన్ని కప్పివేస్తుందని, కండ్లకలక అనేది ఒక అంటువ్యాధని చెప్పారు. ఈ వ్యాధి లక్షణాలను అనుసరించి చికిత్సా విధానం ఉంటుందన్నారు.

విజయవాడలో సీతారాం సిత్రాలు యూనిట్

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : విజయవాడ నగరంలో సీతారాం సిత్రాలు చిత్ర యూనిట్ సందడి చేసింది. పాత రోజులను గుర్తు చేస్తూ పెళ్లి, విసిఆర్ క్యాసెట్‌పై అల్లిన ఒక అందమైన ప్రేమ కథ చిత్రమే సీతారాం సిత్రాలు అని ఈనెల 30న విడుదల కానున్న ఈ చిత్రాన్ని ఆదరించాలని చిత్ర హీరో లక్ష్మణ్ ప్రేక్షకులను కోరారు. బందర్ రోడ్ లోని ఒక హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హీరో లక్ష్మణ్ మాట్లాడుతూ తాను సాఫ్ట్వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న సమయంలో చిత్ర దర్శకుడు నాగ శశిధర్ రెడ్డి చెప్పిన కథ విని వెంటనే హీరోగా నటించేందుకు అంగీకరించినట్లు చెప్పారు. కేవలం కోటిన్నర రూపాయల బడ్జెట్ తో ఈ చిత్రాన్ని పూర్తి చేశామని నలుగురు నిర్మాతలు ఈ చిత్రాన్ని అందమైన ప్రేమ కావ్యంగా మలిచారని తెలిపారు. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రైలర్‌కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించడం సంతోషంగా ఉందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో తమ ప్రమోషన్ కార్యక్రమాలు వేగవంతం చేశామని వెళ్లిన ప్రతి కాలేజీలో యువత తమను ఎంతగానో ఆదరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. మన పాత రోజులను గుర్తు చేస్తూ పెళ్లి, విసిఆర్ క్యాసెట్స్‌పై అల్లిన ఒక అందమైన ప్రేమ దృశ్య కావ్యమని అన్నారు. ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తున్న భ్రమరాంబిక యూట్యూబ్ ద్వారా ప్రేక్షకులకు సుపరిచితమే అని ఆమె క్యారెక్టర్ తెలుగింటి అమ్మాయిలా ఉంటుందని ప్రతి ఒక్కరికి ఆ క్యారెక్టర్ నచ్చుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈనెల 30న థియేటర్‌లలో తమ చిత్రం విడుదల కానుందని ప్రేక్షకులు తమ చిన్న చిత్రాన్ని వీక్షించి ఆదరించాలని ఆయన కోరారు. అనంతరం దర్శకుడు నాగ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ సినిమాల్లో కంటెంట్ ఉంటే ప్రేక్షకులు చిన్నచిత్రమైన పెద్ద చిత్రమైన తప్పక ఆదరిస్తారని నమ్మకంతో సీతారాం సిత్రాలు ప్రేమ కథా చిత్రాన్ని తీయడం జరిగిందన్నారు. తాను కూడా ఈ సినిమాకు దర్శకుడుతో పాటు ఒక నిర్మాతగా కూడా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. ఈ చిత్రంలో సీనియర్ నటులతో పాటు వర్ధమాన నటీనటులు కూడా నటించారని తెలిపారు. కథ నచ్చడంతో హీరో కూడా ఈ

సినిమాకు రెమ్యూనరేషన్ తీసుకోలేదని వివరించారు. అనంతరం చిత్ర సహనిర్మాత పవన్ రాజు మాట్లాడుతూ తనతోపాటు మరో ముగ్గురుతో కలిసి చిన్న సినిమాను నిర్మించినట్లు తెలిపారు. అయితే ఈ చిత్రానికి సంబంధించి విడుదల చేసిన ట్రైలర్ టీజర్‌కు ప్రేక్షకుల నుంచి వస్తున్న స్పందన మరువలేనిదన్నారు. ప్రేక్షకులు తమ చిత్రాన్ని వీక్షించి చిన్న నిర్మాతలను ప్రోత్సహించాలని ఆయన కోరారు. విలేకరుల సమావేశంలో చిత్ర యూనిట్ సభ్యులు మహమ్మద్ సలీం, ఇర్ఫాన్, బుచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు.

ఫుట్‌వేర్ పార్క్ ఏర్పాటుకు కృషి

- ఏపీ ఫుట్‌వేర్ అసోసియేషన్ అధ్యక్షులు చుక్కపల్లి అరుణ్‌కుమార్

మాట్లాడుతున్న అరుణ్‌కుమార్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : రాష్ట్రంలో పాదరక్షల తయారీ, విక్రయ రంగాలను ప్రమోట్ చేసేందుకు నగరంలో ఫుట్‌వేర్ పార్క్ ఏర్పాటుకు కృషి జరుగుతుందని, ఈ విషయంలో ఇప్పటికే తగు ప్రతిపాదనలు కేంద్ర కామర్స్, ఇండస్ట్రీ మంత్రికి నివేదిక అందించినట్లు ఏపీ ఫుట్‌వేర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శిలు చుక్కపల్లి అరుణ్‌కుమార్, వీర్‌ప్రీత్ సింగ్ తెలిపారు. గాంధీనగర్‌లోని అసోసియేషన్ కార్యాలయంలో మంగళవారం అసోసియేషన్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగానే కాకుండా దేశ వ్యాప్తంగా పాదరక్షల పరిశ్రమ జీయస్‌టి పెరుగుదల, బిఐయస్ నిబంధనల విధింపు వలన సంక్షోభాన్ని ఎదుర్కొందని అన్నారు. పాదరక్షలపై 5 శాతంగా ఉన్న పన్నును, 12 శాతానికి పెంచడం వలన ఈ పరిశ్రమ నష్టాల ఊబిలో చిక్కుకుందన్నారు. ఈ జిఎస్‌టి శాతాన్ని 5 శాతానికి తగ్గించాలని వివిధ రాష్ట్రాల పాదరక్షల సంఘాలతో సమన్వయం చేసుకుని తగు పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. పాదరక్షల తయారీ, విక్రయ రంగాల పురోభివృద్ధికి రెండేళ్ల క్రితం రాష్ట్ర విస్తృతితో ఏపీ ఫుట్‌వేర్ అసోషియేషన్ స్థాపించినట్లు తెలిపారు. వివిధ రకాల డిమాండ్లతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదింపులు జరుపుతూ ఫుట్‌వేర్ ఇండస్ట్రీ పురోభివృద్ధికి కృషి చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో చుక్కపల్లి అరుణ్‌కుమార్, వీర్‌ప్రిత్‌సింగ్, అనిల్ కుమార్, సభ్యులు బియస్.కోటేశ్వరరావు, శ్రీనివాసబాబు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నికల...

2024-26 సంవత్సరానికి గానూ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సిహెచ్.అరుణ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా కె.శ్రీనివాసరెడ్డి, డి.భరత్‌కుమార్, ఎంపికవ్వగా కార్యదర్శిగా వీర్‌ప్రీత్‌సింగ్, కోశాధికారిగా అనిల్ కుమార్ భవానీ ఎంపికయ్యారు. జాయింట్ సెక్రటరీగా హెచ్.చంద్రశేఖర్, జాయింట్ సెక్రటరీ -2గా వై.వి. రమేష్ ఎన్నికయ్యారు.

అరుణ్‌కుమార్

వీర్‌ప్రీత్ సింగ్

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం దృశ్యాలు

ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న ఎంఎల్‌సి లక్ష్మణరావు, తెలకపల్లి రవి, డాక్టర్ సుధాకర్, ప్రజాశక్తి సిజిఎం అచ్యుతరావు

ఆకట్టుకున్న ప్రజాశక్తి ఫొటో ఎగ్జిబిషన్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో : సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రజాశక్తి ఫొటో ఎగ్జిబిషన్ చూపరులను ఆకట్టుకుంది. దినపత్రిక ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకూ సాగిన ప్రస్థానంపై అరుదైన చిత్రాలను ఈ ఎగ్జిబిషన్‌లో ఉంచారు. పత్రిక ఎడిషన్ల ప్రారంభ సందడి, ఆ సమయంలో హాజరైన అతిథుల ఫొటోలు, ప్రకృతి విపత్తుల సమయంలోనూ, కొన్ని ప్రత్యేక రోజుల్లోనూ ప్రజాశక్తి సిబ్బంది చేపట్టిన సేవా కార్యక్రమాలు, ఆరోగ్య, రక్తదాన శిబిరాలు, అంబలి కేంద్రాలు వంటివాటిని తెలియజేస్తూ ఏర్పాటు చేసిన చిత్రాలు సంస్థ నిబద్ధతను తెలియజెప్పాయి. ప్రజాశక్తి వెలువరించిన ప్రత్యేక సంచికలను గుర్తు చేస్తూ ఏర్పాటు చేసిన ఫొటోలు, 1981లో ఫ్లాట్ బెడ్ రోటరీ మెషిన్ ద్వారా పత్రిక ప్రింటింగ్, విజయవాడలో ఆఫ్‌సెట్ మెషిన్ ప్రారంభం సందర్భంగా జోగారావు, సుందరయ్య, బిటి.రణదివె మాటామంతి వంటి అరుదైన చిత్రాలను ఈ ఎగ్జిబిషన్లో ఏర్పాటు చేశారు.

మాట్లాడుతున్న ప్రముఖ రాజకీయ విశ్లేషకులు తెలకపల్లి రవి

డాక్టర్ సుధాకర్

డాక్టర్ అరుణ

కవి నల్లి ధర్మారావు

ప్రజాశక్తి ఎడిటర్ తులసీదాస్

గేయాలు ఆలపిస్తున్న పిఎన్ఎం కళాకారులు

సభకు హాజరైన ప్రజాశక్తి సిబ్బంది, కళాకారులు, కవులు, పలువురు ప్రముఖులు

గద్దన్న

ప్రజాశక్తి సిజిఎం అచ్యుతరావు